ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 2 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 2-4-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

'ఆంధ్రప్రదేశ్' అనేపేరుకు తెలంగాణాలో సుముఖభావం

పారిస్‌లోని భారత రాయబారి సర్దార్ మాలిక్ ఇటీవల తమ నివాస భవనంలో మొరార్జీకు స్వాగతమిచ్చి, తన ఉద్యోగబృందాన్ని వారికి పరిచయం చేస్తున్న దృశ్యం

పురపాలక సంఘాల ఎన్నికలు

ప్రజాపార్టీ స్వతంత్రపక్షంగా పోటీ చేస్తుందట

కర్నూలు, మార్చి 31: రాబోయే పురపాలక సంఘాల ఎన్నికలలో ప్రజాపార్టీ స్వతంత్రపక్షంగా పోటీ చేస్తుందని ఆ పార్టీ ప్రముఖులలో ఒకరు అన్నారు.

ప్రజాపార్టీ ఏర్పడినప్పటి నుంచి ఆ పార్టీ అధ్యక్షుడుగా ఉంటూవచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం కంపెనీల చట్టం అమలు సలహా సంఘాధ్యక్షుడుగా నియమితులైనందున పార్టీ కొత్త అధ్యక్షుని ఎన్నిక త్వరలో జరుగుతుందని కూడా పార్టీ నాయకులలో ఒకరు అన్నారు.

శాసనసభకు కిందటిసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీతో కలిసి ప్రజాపార్టీ పోటీ చేసింది. ఐక్య కాంగ్రెసు అభ్యర్థులుగా ప్రజాపార్టీ తరఫున అయిదుగురు ఆంధ్ర శాసనసభకు ఎన్నికైనారు.

శ్రీ నాగేశ్వరరావు ప్రకటన

కర్నూలు, మార్చి 31: వచ్చే పురపాలకసంఘాల ఎన్నికల్లో ఆంధ్ర ప్రజాపార్టీ విడి పార్టీగానే పోటీ చేస్తుందని, ఆ పార్టీనాయకుడు మంత్రి శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

అయితే కిందటి శాసనసభ ఎన్నికల్లో మాదిరి కాంగ్రెస్‌తో చేరి ఇతర పార్టీలతో పోటీ చెయ్యడానికి అభ్యంతరం లేదని చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం స్థానే అధ్యక్షుని ఎన్నుకోడానికి పార్టీ సర్వసభ్య సమావేశం త్వరలోనే జరుగుతుందని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

మాస్కో, మార్చి 31: బెల్‌గ్రేడ్‌లో జరగనున్న సోవియట్ ఛాయాచిత్రకళా ప్రదర్శనంలో, ఎన్నడూ లేనిది, ఈమారు, స్త్రీల పూర్తి నగ్న చిత్రాలు నాలుగు ప్రదర్శిస్తారట.

శాసనసభ్యులలో దాదాపు అందరూ దాన్నే బలపరుస్తున్న సూచన

రాష్ట్ర నామకరణం విషయమై చర్చల నిమిత్తం కర్నూలుకు నాయకుల ప్రయాణం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాదు, ఏప్రిల్ 1: తెలంగాణా శాసనసభ్యుల్లో చాలామంది నూతన రాష్ట్రాన్ని "ఆంధ్ర ప్రదేశ్" అనిపిలవటానికే సుముఖంగా ఉన్నారు. దీనికి తెలంగాణావాదులలో కొందరు ఎందుకు అభ్యంతరం చెబుతున్నారో అర్థం కావటం లేదు.

హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు, రెవెన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి, వ్యవసాయమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాత్రం నూతనరాష్ట్రాన్ని "తెలుగు ప్రదేశ్" అని నామకరణం చేయాలని అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్ర రాష్ట్రంలోని నాయకులు "ఆంధ్రప్రదేశ్" అని పిలవటానికే ఉద్దేశిస్తున్నారు.

తెలంగాణా నాయకులు, నూతన ఆంధ్రరాష్ట్రానికి నామకరణం నిర్ణయించే సందర్భంలో ఆంధ్ర నాయకులతో చర్చలు జరపటానికి రేపు కర్నూలు బయలుదేరుతున్నారు. ఈచర్చలు ఏప్రిల్ 3, 4 తారీఖుల్లో జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు ఈనెల 4వ తేదీన కర్నూలు చేరుకుంటారు. అక్కడ నుంచి వీరు తిరుపతి వెళతారు. ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు రెవెన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి, వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డి కర్నూలుకు రేపు బయలుదేరుతున్నారు.

పశ్చిమజర్మనీ కాసపత్రాశైవచ్చారని పశ్చిమ బెర్లిన్ శరణార్థికాధికారులు తెలుపుతున్నారు. ఫిబ్రవరిలో కంటె ఈనెలలో 3500 మంది ఎక్కువ వచ్చారు.

ఐరోపాలం వెళ్లిపోయి ఈస్టర్ పండుగ వచ్చినందువల్ల ఇంతమంది వచ్చారని భావిస్తున్నారు.

తూర్పుజర్మనీనుంచి 15 వేల మంది పరారీ

బెర్లిన్, మార్చి 31: తూర్పుజర్మనీ నుంచి 15 వేలమంది మార్చి నెలలో

కాశ్మీర్ అభివృద్ధి

వచ్చే ప్రణాళికలో 51 కోట్ల కేటాయింపు

జమ్మూ, మార్చి 30: కాశ్మీర్‌లో రెండో పంచవర్ష ప్రణాళికలో 51 కోట్ల 27 లక్షల రూపాయలు ఖర్చు పెడతారు. ఈ ప్రణాళికను, అందులో వివరాలను వివరిస్తూ, దాని మసాయిదాను ముఖ్యమంత్రి బక్షీ గులాంమహమ్మద్ నేడు రాష్ట్ర శాసనసభ్యులకు అందజేశారు.

ఈ మొత్తంలో 7 కోట్ల 84 లక్షలు వ్యవసాయాభివృద్ధికీ, సమాజ వికాస కార్యక్రమాలకు ఖర్చు పెడతారు. 12 కోట్ల రూపాయలు పెట్టి జమ్మూ సరిహద్దుల దాపుల్లో ఒక కాలువను త్రవ్వుతారు. వరదనివారణకు 3 కోట్లు కేటాయించారు.

ప్రణాళిక కాలంలో ఈ రాష్ట్రంలో 18 వేల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చెయ్యాలని, 800 మైళ్ళ కొత్తరోడ్లను వెయ్యాలని, 19 పెద్దవంతెనలను కట్టాలని ఆలోచనలు వున్నాయి.

నీటి పారుదల సౌకర్యాలు కల్పించే నిమిత్తం 6¾ కోట్లు, రోడ్లు, రోడ్డు రవాణావిూద 6 కోట్లు ఖర్చు పెడతారు.

ప్రజారోగ్యాన్ని బాగుపరచేందుకు జనపదాలలో 16 ఆస్పత్రులను పెట్టడమేగాక, ప్రస్తుతంవున్న ఆస్పత్రులలో 600 మంచాలను అధికంచేస్తారు.

వచ్చే 5 సంవత్సరాలలోను ఆహారోత్పత్తిని ఇప్పటికన్నా 20 లక్షల మణుగులు పెంచాలని, ఒకలక్ష నలభైవేలు ఎకరాలను సాగులోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నారు.

విద్యారంగంలో వచ్చే 5 ఏండ్లలోను జరిగే మార్పులనుగురించి విద్యామంత్రి సాదిక్ ప్రశ్నోత్తరాల సమయంలో వివరించారు. ఈ కాలంలో 500 బేసిక్ పాఠశాలలు పెట్టాలని, 40 హైస్కూళ్ళను కొత్తగా స్థాపించాలని, 10 హైయర్ సెకండరీస్కూళ్ళను, 6 మెట్రిక్ ట్రైనింగు స్కూళ్లను పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అంతేగాక 4 ఇంటర్ మీడియట్ కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా మార్చాలనికూడా సంకల్పిస్తున్నది.

ఆంధ్రరాష్ట్రానికి రు 70 కోట్ల అప్పు

తీర్చడానికి శ్రద్ధ అవసరమని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

గుడివాడ, మార్చి 31: "మద్రాసు రాష్ట్రంనుంచి విడిపోయేనాటికి ఆంధ్ర రాష్ట్రానికి రు 30 కోట్ల అప్పు వున్నది. ఇప్పుడు రు 70 కోట్లవరకు పెరిగింది. 2 కోట్ల 5 లక్షల జనాభాగల రాష్ట్రానికి ఇదేమంత తక్కువ మొత్తం కాదు. నీటిపారుదల సౌకర్యాల నిర్మాణాలన్నీ పూర్తిఅయిన తరువాత చిన్నచిన్న వాయిదాలలో ఈ అప్పు తీర్చివెయ్యడానికి కృషి జరుగుతుంది" అని నిన్నసాయంకాలం ఇక్కడ జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

పట్టణకాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ ఎం. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎ. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్. వేమగిరిరావు, జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం మొదలైనవారు సభకు వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సభలో ప్రసంగించుచూ యిట్లా అన్నారు: "ఎన్నికలు జరిగిన తరువాత నేను ఇక్కడికి రావడం యిదే మొదటిసారి. ఎన్నికల తరువాత దేశంలో చాలా ముఖ్యమైన సంఘటనలు జరిగినవి. ఇంకా జరగనున్నవి."

"విద్యాసంస్కరణల విషయంలో ఆంధ్రరాష్ట్రంలో చాలా కృషి జరిగింది. స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షలకు కిందటేడు 40 వేలమంది విద్యార్థులు హాజరుకాగా ఈ యేడు సుమారు 51 వేలమంది హాజరైనారు."

"ప్రతిగ్రామంలోను ఏకోపాధ్యాయ పాఠశాలను ప్రభుత్వం యేర్పాటు చేస్తాను. ఎక్కువజనాభా గల గ్రామాలలో హాయర్ ఎలిమెంటరీ పాఠశాల లేదా ఉన్నతపాఠశాలలను ఏర్పాటుచేయిస్తాను. తరతమ భేదాలనేవేవీ లేకుండా పిల్లలందరికి 8-వ ఫారం వరకు ఉచితవిద్యాబోధన సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ ఏర్పాటుకు ప్రభుత్వం సాలీనరు 15 లక్షలు అదనంగా ఖర్చు చేయవలసి ఉంటుంది. పన్నులద్వారా ఈ తరుగుదలను భర్తీచేస్తారు."

"విశాలాంధ్రఏర్పడిన తరువాత తెలంగాణా ప్రజల విద్యా పాటవాన్ని అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంచాలాకృషి చేయవలసి వుంటుంది. మొత్తం తెలంగాణా ప్రాంతమంతటిలోను 3 లేక 4 కళాశాలలు మాత్రమే ఉన్నవి. వరంగల్లులోని కళాశాల ఒక్కటే ఆప్రాంతమంతటికి కళాశాల. ఇక కృష్ణాజిల్లాలో విద్యాబోధన సౌకర్యాలతో తెలంగాణాలోని సౌకర్యాలను పోల్చిచూడండి. ఈజిల్లాలో 8 కళాశాలలు ఉన్నవి."

అతరువాత నీటిపారుదల సౌకర్యాల నిర్మాణాల విషయం, ప్రస్తావించి ఇటీవలనే శంకుస్థాపనోత్సవం జరిగిన నాగార్జున సాగరం ప్రాజెక్టు భారతదేశంలోకల్లాభక్రా-నంగల్ ప్రాజెక్టుతరువాత రెండవపెద్ద ప్రాజెక్టు కాగలదని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు:

"ఇంతవరకు మెట్ట ప్రాంతాలుగా ఉంటూ వచ్చిన భూములను మాగాణి భూములుగా మార్చడానికి వీలుగా కృష్ణాజలాలను కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతానికి సప్లై చేయించడానికి ప్రభుత్వం శాయశక్తుల కృషిచేస్తున్నారు."

"నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్మాణం ఖర్చులో ఆంధ్ర రాష్ట్రం

3 వ పేజీ 3 వ కాలం చూడుడు

ఆయుర్వేదాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి

ఔషధాల విషయంలో పరాధీనత పోవాలని రాష్ట్రపతి అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 31: భారతదేశంలో కోట్లాది ప్రజలింకా విశ్వసిస్తున్న ఆయుర్వేద, యునానీ వైద్య విధానాలను ప్రోత్సహించడం అవసరంఅనీ, పాశ్చాత్య ఔషధాల కోసం మన దేశం పరాధీనతనుండి బైటపడాలనీ, రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ ఆయుర్వేద యునానీ తిబ్బియా కళాశాల (ఢిల్లీ) పట్టప్రదానోత్సవంలో బోధించారు.

ఈనాడు మనదేశంలో ప్రభుత్వాలు ఎలోపతి వైద్య పరిశోధన, విద్యాబోధనలకు ఆయుర్వేద పరిశోధనవిద్యాబోధనలకంటె ఎంతో అధికంగా ధనం వ్యయం చేస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు.

ప్రజల ఆరోగ్యం వృద్ధికావడం మన ఏకైక లక్ష్యం. ఇందుకోసం కార్యక్రమం ఎలా నిర్ణయించినా, అందులో ఆయుర్వేదం, యునానీ వైద్యాలకు కూడా సులువుగా స్థానం కల్పించవచ్చు నన్నారు.

దేశీయ విధానాలవల్ల వైద్యం అతిచౌకలో ప్రజలకు లభిస్తుంది. దీని వలన యింతలో ఔషధాల విషయంలో పరాధీనతనుండి బైటపడ వచ్చును.

దేశీయౌషధాల తయారీకి కావలసిన ముడిసరుకు అంతా మనదేశంలోనే లభిస్తుంది.

ఒకప్పుడు మనదేశంలో ప్రభుత్వం ఒక్క ఎలోపతీ వైద్యాన్నే గుర్తించింది. దేశీయవైద్యాలు అశాస్త్రీయం పురాతనం అని భావించారు. దానితో విద్యావంతులైన వారికి దేశీయ వైద్యాలలో విశ్వాసం నశించింది.

కాని గ్రామీణప్రాంతాల్లో కోట్లాది ప్రజలు దేశీయ వైద్యాలమైనే ఆధారపడుతున్నారు. వీరికి ఎలోపతీ వైద్యాలయాలు, వైద్య సౌకర్యాలు లభించక కాదు. వీరికింకా దేశీయ విధానాలలో విశ్వాసం వుంది.

కిందటి పధ్నేళ్లలోగా ప్రభుత్వాల ప్రజారోగ్య కార్యక్రమాలలో దేశీయ వైద్యాలకు కొంత స్థానం లభిస్తోంది. కోట్లాది ప్రజలకు దీనివల్ల కూడా కొంత ఉపకారం కలుగుతోందని గుర్తించారు.

ప్రభుత్వ ప్రోత్సాహము, ప్రజల విశ్వాసమూ ఈ విధానాలకు లభించాలంటే, అవసరమయిన మార్పులు తెచ్చి దేశీయవైద్య విద్యాబోధన వ్యవస్థను సవరించాలి. ఆధునిక శాస్త్ర పద్ధతులను అవసరాన్ని బట్టి, వీలునుబట్టి విస్తృతంగా ఈ విద్యాబోధలో ప్రవేశపెట్టవచ్చును. మౌలికగవేషణ, ప్రమాణౌషధాల తయారీ, పరిశోధన చాల అవసరం అని రాష్ట్రపతి చెప్పారు.

బొంబాయి, మార్చి 31: నేటితో ఆకుపచ్చ ప్రతిపాదిత బైస్కూళ్లను పాటించే ప్రపంచ నమ్మకంగా తెలిసింది. మిగిలిపోయిన కోటా నగరంలోని ప్రాంతాలవారిగాని ఏనుమతి చేయడానికి కోరలేదు. సుమారు 60 వేలశేర్ల ప్రత్తి యిలా దిగుమతి అయినది.

మామూలు ఆయుధాల పరిమితి ముందు తేలాలి

అప్పుడు అణ్వస్త్రాల పరిష్కారం సులభమని రష్యా ప్రతిపాదన

మాస్కో, మార్చి 31: ఆయుధాల తగ్గింపు విషయమై రష్యా ఒక కొత్త పథకాన్ని తయారు చేసిందని, దాన్ని మొన్న మంగళవారంనుంచి లండన్‌లో జరుగుతున్న ఉపసంఘ సమావేశంలో ప్రతిపాదించిందని టాస్ వార్తా సంస్థ నేడు వెల్లడి చేసింది.

ఈ పథకంలో వున్న కొత్తదనం ఇది: అణ్వస్త్రాలను గురించిన చర్చను వేరుగాను, మామూలు ఆయుధాలనుగూర్చిన చర్చను వేరుగాను జరపడం మంచిది. ప్రస్తుతం ముండిపడిన యీ వ్యవహారాన్ని తేల్చడానికి ఈ రెంటిని వేరువేరుగా, వేరు వేరు ప్రాతిపదికల ననుసరించి చర్చించడం సబబు. అణువు ఆయుధాల తగ్గింపు వ్యవహారానికి, ఈ మామూలు ఆయుధాల తగ్గింపు వ్యవహారం ఒక షరతుగా వుంచడం తగదు. దానికి అదే: దీనికి ఇదే. అట్లా అని అణ్వస్త్రాల విషయంలో ఒప్పందం కుదరదని, అది అసాధ్యమని రష్యా అనుకోవడం లేదు. ఈ సూచనకు ఆ అర్థం లేదు. అణ్వాయుధాలను నిర్నిబంధంగా నిషేధించాలన్నదే రష్యావాదం. రష్యా ఆదినుంచి ఈ సంగతిని చెబుతూ వుంది.

మొన్న లండన్ సభలో రష్యా ప్రతినిధి గ్రోమికో యీ పథకాన్ని ప్రతిపాదించాడు. ఈ పథకాన్ని ఆమోదిస్తే ఆ అనంతరం అణ్వస్త్రాల నిషేధం తేలిక అవుతుందని రష్యా ఆశిస్తున్నది.

రష్యా ఈ కొత్త పథకాన్ని పశ్చిమ రాజ్యాల సైన్యాలు, తూర్పు రాజ్యాల సైన్యాలు పరిమితులకు, అంతర్జాతీయమైన కంట్రోలు ఏర్పాట్లను, హాఠాత్తుగా దండయాత్రలు సాగకుండా వుంచేందుకు తగు హెచ్చరికలను గురించి విపులంగా రచించింది. ఈ పని అంతా 1956-58 లలోగా పూర్తికావా

5 వ పేజీ 4 వ కాలం చూడుడు

ఉప ఎన్నికలలో మహా రాష్ట్ర సభ్యుల పోటీ

బొంబాయి, మార్చి 31: సంయుక్త మహారాష్ట్ర సమస్యపై శాసన సభనుంచి రాజీనామా చేసిన 9 మంది 'మే' నెలలో జరిగే ఉపఎన్నికలలో తిరిగి పోటీ చేస్తారు. అధికార కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా వీరు నిలుస్తారు.

పట్టణాలలో మంచి నీటి సప్లయికి డబ్బు

మూడవ కేటాయింపు వివరాలు

కర్నూలు, మార్చి 31: పట్టణాలలో మంచినీటి సప్లయి, మురుకినీటికాలవల నిర్మాణ పథకాలకు 1955-56 లో భారత ప్రభుత్వం కేటాయించిన రు 75 లక్షలనుంచి ఆంధ్ర రాష్ట్రానికి మూడవ వాయిదా సొమ్ముగా రు 25 లక్షలు లభించింది.

ఆ సొమ్మును రాష్ట్రంలోని పురపాలకసంఘాలకు ఈ క్రింది విధంగా పంపిణీ చేశారు:

గుంటూరు మంచి నీటి సప్లయి పథకానికి రు 65 వేలు. కాకినాడ మంచినీటి సప్లయి పథకంలో ఒకటి, మూడు విభాగాలను అమలు జరిపేందుకు—రు 1 లక్ష; విశాఖ పట్టణం మంచినీటి సప్లయి పథకానికి (అంచనా రు 1 లక్ష 84 వేలు) రు 33 వేలు. విజయవాడ మంచినీటి సప్లయి పథకానికి రు 30 వేలు; హిందూపురం మంచినీటి సప్లయి పథకానికి రు 1 లక్ష; కడప మంచినీటి సప్లయి పథకానికి రు 2 లక్షలు) నంద్యాల మంచినీటి సప్లయి పథకానికి రు 1 లక్ష 50 వేలు; చిత్తూరు మంచినీటి సప్లయి పథకానికి రు 1 లక్ష 50 వేలు; గుంతకల్లు మంచినీటి సప్లయి పథకానికి రు 70 వేలు. గోస్తని కొత్త పథకానికి — రు 16 లక్షల 2 వేలు.

అయిదేళ్లలో ఉక్కు సమృద్ధిగా ఉత్పత్తి

పరిశ్రమల మంత్రి ఆశాభావం

రాయపూరు, మార్చి 31: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరున భిలై, దుర్గాపూర్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలు పూర్తిగా ఉత్పత్తి ప్రారంభిస్తాయనీ, అనాటికి ఉక్కు పరాయిదేశాల నుంచి దిగుమతి చేసుకో నక్కర లేకుండాస్వయం సమృద్ధిగా మన దేశంలో నేఉత్పత్తికాగలదనీ పారిశ్రామిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

శ్రీ కృష్ణమాచారి భిలైలో రష్యన్ ఉక్కు కర్మాగారం నెలకొల్పే ప్రాంతాన్ని పరిశీలించివచ్చారు.

ఆ అయిదేళ్లపైన మరో అయిదేళ్ల వరకూ ఇంకో ఉక్కు కర్మాగారం స్థాపించాలనే ఆలోచన ఉండదన్నారు.

ఉన్నవానిలోనే వీలైనంత ఎక్కువగా ఉత్పత్తి చెయ్యడానికే ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందన్నారు.

భిలై కర్మాగారనిర్మాణం తుది నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. 1958 ఆఖరులో ఇక్కడ ఉక్కు ఉత్పత్తి ఆరంభమౌతుంది.

ఇటీవల రష్యా ఉపప్రధాని శ్రీ మికోయాన్‌తో సమాలోచనలు తృప్తికరంగా జరిగాయని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

హైదరాబాదులో నూనెవిత్తుల పరిశోధనా కేంద్రం

దేశం మొత్తంమీద ఐదింటిని స్థాపించాలని నిర్ణయం

కాన్పూరు, మార్చి 31: హైదరాబాదు, కోయంబత్తూరు, న్యూఢిల్లీ, లూధియానా, కాన్పూరులలో ఐదు ప్రాంతీయ పరిశోధనా కేంద్రములను నూనెవిత్తుల సంఘం నేడు నిశ్చయించింది. పీటివిషయమై వివరాలను రూపొందించేందుకు నిపుణులతో ఒక సంఘాన్ని నియమించింది.

నేటి సమావేశానికి శ్రీ యం. యస్. రంధ్వా అధ్యక్షత వహించారు. సుమారు 288 వేల రూపాయలు ఖర్చుకాగల పరిశోధనా పథకాలను మంజూరు చేశారు. మధ్య ప్రదేశ్ లో రెండు, పశ్చిమ బెంగాల్, మైసూరు, సౌరాష్ట్రలలో ఒక్కొక్కటి చొప్పున, మొత్తం ఐదు "ఫార్మ్ స్టేషన్లు" నెలకొల్పాలని నిర్ణయించారు.

నూనె విత్తుల వుత్పత్తి (దేశంలో వాడకానికి, విదేశాల ఎగుమతికి) ఎక్కువచేయాలని శ్రీ రంధ్వా తమ ప్రసంగంలో సూచించారు. వివిధ ప్రాంతాలకు చమురును త్వరగా సరఫరా చేయడానికి అదనంగా ట్యాంకు వ్యాగన్లు అందుబాటులో వుంచడానికి రైల్వేశాఖ అంగీకరించిందని తెలిపారు. ద్వితీయ ప్రణాళికా కాలానికి కేటాయించిన నూనె విత్తుల వుత్పత్తి వివరాలను తెలియజేశారు.

అవసరంలేని చమురుపై విధించనిశ్చయించిన ఎక్సైజ్ డ్యూటీని నగానికి తగ్గించాలని ప్రభుత్వానికి యీ సంఘం సూచించింది. మురగాసుగల పరిశ్రమ విచారణకు ఒక నిపుణుల సంఘం నియమించాలని కోరారు.

ప్రభుత్వ పరిశ్రమల పరిశీలన

లోక్ సభలో అధికార తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 31: ప్రభుత్వం నడిపే వ్యాపారాలను, పరిశ్రమలను పరిశీలించి, వాటి ముఖ్యవైఖరులను సమీక్షించేందుకుఒక సంఘాన్ని నియమించాలని కోరుతూ శ్రీ జి. డి. సోమాని (ప్రముఖ పారిశ్రామికుడు) ఒక అనధికార తీర్మానాన్ని లోకసభలో ప్రతిపాదించారు. ఈ సంఘంలో కొందరు స్వతంత్రులు, కొందరు వ్యాపారులు, కొందరు పారిశ్రామిక వేత్తలు సభ్యులుగా ఉండాలని ఈయన ఇందులో కోరారు.

ఈ తీర్మానానికి ఒకసవరణను ప్రతిపాదిస్తూ, శ్రీ టి. ఎన్. సింగ్, యీ సంఘమే ప్రైవేటు పరిశ్రమల సంగతులను, వ్యాపారాల సంగతులను పరిశీలించాలని సూచించారు. కాని స్పీకరు ఈ సవరణను అనుమతించలేదు.

ఈ తీర్మానాన్నిగూర్చి చర్చ జరుగుతూ వుండగానే సభవారు లేచారు.

సవంత్‌వాడి, మార్చి 31: గోవాలో పోర్చుగీసు అధికారులు కిందటివారం వందమంది జాతీయ సంఘ సేవకులను అరెస్టుచేశారని, ఇక గోవా జాతీయ సంఘ కార్యాలయానికి వార్తలు చేరాయి.

స్టాలిన్ రెండో భార్య

హత్యచేశాడని ప్రవాద

లండన్, మార్చి 31: స్టాలిన్ తన ద్వితీయపత్ని నదియాను స్వయంగా హత్యచేశాడని మాస్కోనుంచి ప్రవాద బ్రిటిషు విదేశాంగశాఖకు చేరింది.

నదియా 1932 లో ఆత్మహత్య వల్లనో, లేక జబ్బువల్లనో మరణించినట్లు అనుకున్నారు. కాని ఆమెను స్టాలిన్ స్వయంగా పిస్టల్‌తో కాల్చి చంపినట్లు సోవియట్ కమ్యూనిస్టు కాంగ్రెసు కేంద్ర సంఘం తయారుచేసిన ఒక లేఖలో తెలిపారట. ఈ లేఖను రష్యాఅంతటా కమ్యూనిస్టుపార్టీ సభల్లో చర్చిస్తున్నారట.

స్టాలిన్ ఈమెను 1917 లో వివాహం చేసుకున్నాడు. అప్పుడు అతడి వయస్సు 40, ఆమె వయస్సు 19.

సయిద్ రేవు

బ్రిటిష్ సేనల నిష్క్రమణ

లండన్, మార్చి 31: సూయజ్ కాలువ మీదనున్న బ్రిటిష్ సైనిక కేంద్రం సయిద్ రేవునుంచి ఇంకా మిగిలిన ఆఖరు బ్రిటిష్ సైనిక దళాలు ఒక యుద్ధ నౌకలో తరలి పోతున్నాయని బ్రిటిష్ అధికారులు తెలియ చేస్తున్నారు.

ఈజిప్టుతో బ్రిటన్ చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఈజిప్టు నుంచి బ్రిటిష్ సేనలు పూర్తిగా నిష్క్రమించాలి.

ఇవాళ సేనలు పోగా, నిష్క్రమణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఒక్కదళం మాత్రం ఇంకా ఇక్కడ జూన్ 18వ తేదీవరకూ ఉంటుంది.

రాబర్ట్ మెంజిస్ పదవీ విరమణ?

కాన్బెర్రా, మార్చి 31: ఆస్ట్రేలియా ప్రధానమంత్రి శ్రీ రాబర్ట్ మెంజిస్ 1956-57 బడ్జెటును పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరవాత తమ పదవినుంచి విరమించగలరని ఇక్కడ వార్తలు పొక్కాయి. వీరి వయస్సు 61 సంవత్సరాలు. కాని వారి మిత్రులు మరింకా 18 మాసాలవరకూ పదవిలో ఉంటారని చెప్తున్నారు.

మీర్జా యిస్మాయిల్‌కి పాక్ ఉద్యోగం?

కరాచీ, మార్చి 31: పాకిస్థాన్ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు అధ్యక్షులుగా తమ తరవాత మీర్జా ఇస్మాయిల్‌ను నియమిస్తున్నారనే వార్త అబద్ధం అని ప్రస్తుత అధ్యక్షులు గులాం ఫరూక్ ప్రకటించారు. (శ్రీ మీర్జా ఇస్మాయిల్ ఇదివరలో మైసూరు, హైదరాబాద్‌లలో పనిచేశారు.)

మహాపంజాబ్ సమితి ఆరోపణలు

శ్రీ పంత్ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 31: పంజాబ్ పునర్నిర్మాణ పథకానికి అత్యధిక సంఖ్యాకులు ఆమోదించారని, దీనిని విమర్శించేవారు కేవలం రాజకీయ ప్రయోజనాలకోసమే చేస్తున్నారని శ్రీ గోవిందవల్లభ పంత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వయూ-ఆకాలీలు రహస్యంగా "రాజీపడ్డారన్న" ఆరోపణతో మహాపంజాబ్ సమితి నాయకుడు శ్రీ బలరాంజీదాస్ టాండన్ నిరాహారదీక్ష సాగిస్తున్నందుకు విచారం వెల్లడిస్తూ, ఇది రాజీపథకం కాదని గుర్తించాలని కోరారు. ఇంకా కొన్ని విషయాలు తేలాక సందేహాలకు సమాధానాలు చెపుతామన్నారు.

ఈ విషయమై శ్రీ యం. యం. త్రివేదీ వాయిదా తీర్మానం ప్రతిపాదించారు. కాని చర్చకు రాలేదు. సభాపతి కల్పించుకుంటూ నిరాహారదీక్షల ద్వారా ప్రభుత్వాన్ని లొంగదీయ ప్రయత్నించడం కంటె స్వల్పవ్యవధి ప్రశ్న వేస్తే అనుమతిస్తామన్నారు.

శ్రీ టాండన్ దీక్ష యింకా కొనసాగుతోందని శ్రీ త్రివేదీ చెప్పగా శ్రీ పంత్ సమాధానమిస్తూ, ఇట్టి పనులు తమకు నచ్చవనీ, పంజాబ్ పునర్నిర్మాణం గురించి శ్రీ భటర్జీ, శ్రీ కేశవ్ చంద్, శ్రీ గోకుల్ చంద్ నారంగ్, ఆచార్య రాందేవ్, టాండన్ ప్రభృతులను తాము కలుసుకున్నామని, సంభాషణలు తృప్తికరంగా సాగినట్లు తాము భావించామనీ చెప్పారు.

రూప చిత్రం

అనుమతిలేనిది ప్రదర్శించ కూడదు

రోమ్, మార్చి 31: ఒక జర్మన్ నర్తకి రూపచిత్రాన్ని నడుమువరకూ నగ్నంగా ఒక ఇటాలియన్ చిత్రకారుడు చిత్రించాడు. చిత్రించ నిచ్చినందుకు ఆమెకు కొంతధనం చెల్లించాడు. తరవాత ఆ చిత్రాన్ని ఒక నైట్ క్లబ్ కి గోడని అలంకరించడానికి అమ్మాడు.

జర్మన్ నర్తకి తన నగ్నచిత్రాన్ని ప్రదర్శించే హక్కు చిత్రకారునికి లేదంటూ దావా తెచ్చింది. మోడల్‌గా ఆమెకు వేతనం చెల్లించినందువల్ల చిత్రంపై పూర్తిహక్కు, ప్రదర్శించే హక్కు తనకున్నదని చిత్రకారుడు వాదించాడు.

ఈ కేసు విచారించిన ఇటాలియన్ జడ్జి చిత్రాన్ని ప్రదర్శించే హక్కు చిత్రకారునికి లేదని తీర్పు ఇచ్చారు. పైగా కళాపోషకులకోసం ఇచ్చే చిత్ర ప్రదర్శనకీ, నైట్ క్లబ్‌లో నిత్యం గోడకి అలంకరించడానికీ కూడా వ్యత్యాసం ఉందని తీర్పులో చెప్పారు.

అగ్నిప్రమాదం

తాడిపత్రిలో రు 15 వేల ఆస్తినష్టం

తాడిపత్రి, మార్చి 28: ఈ పట్టణంలోని శ్రీ సాయిబాబా జిన్నింగ్ ఫ్యాక్టరీలో నిన్న అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు 80 కట్టల పత్తి పరశురామ ప్రీతి అయినది. సుమారు రు 15 వేలు నష్టం సంభవించిందని అంచనా.

బందరులో చౌక దుకాణాలు

ఏర్పాటు చేయించమని విజ్ఞప్తి

బందరు, మార్చి 29: ఈ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో చవక దుకాణాలను ఏర్పాటు చేయించి బియ్యం మానికి 11 అణాలకు అమ్మించమని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 25 వ తేదీన ఇక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు. శ్రీ ఎమ్. శ్రీహరిరావు సభకు అధ్యక్షత వహించారు. ప్రణాళిక అభివృద్ధి పనులకు డబ్బు కావాలని పేదలమీదకూడా సమంగా పడే పన్నులు వేయడం న్యాయంకాదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి విమర్శించారు.

పలమనేరు ప్రాంతంలో జ్వరాలు

పలమనేరు, మార్చి 30: పలమనేరు, పరిసర ప్రాంతాలలో జ్వరాలు చాలా ఎక్కువగా ఉన్నవి. ప్రాణప్రమాదం కలిగించకపోయినా వారం రోజులలో ఈ జ్వరింపల్ల పూర్తిగా బలహీనులైపోతున్నారు. ఎండలు అప్పుడే ఎక్కువ కావడం దీనికి కొంతవరకు కారణమంటున్నారు.

కదిరి కోళ్ళపరిశ్రమ కేంద్రం

కదిరి, మార్చి 29: కదిరిలో కోళ్ళ పరిశ్రమ అభివృద్ధి కేంద్రానికి సహకారశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ నెల 25 న ప్రారంభోత్సవం చేశారు. జిల్లాకలెక్టరు, స్థానిక శాసన సభ్యులు, జిల్లా ప్రణాళికా శాఖాధికారి, అభివృద్ధిశాఖ ఉద్యోగి తదితరులు సభలో పాల్గొన్నారు.

కోళ్ళ పరిశ్రమాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన ఈ కేంద్రాన్ని నెలకొల్పారు.

ఛార్టర్డ్ అక్కౌంటెంట్లు

డా॥ సి. పి. రామస్వామి అయ్యర్ హితవు

మదరాసు, మార్చి 31: దేశములో వాణిజ్యపారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించటానికి ఛార్టర్డు అక్కౌంటెంట్లకు విశేష అవకాశాలు ఉంటాయనీ, వారీ విషయంలో తమ బాధ్యతలను బాగా గుర్తించి వ్యవహరిస్తూ ప్రజల యోగక్షేమాల సంరక్షకులుగా ఉండాలనీ డా॥ సి. పి. రామస్వామి అయ్యర్ మదరాసు ప్రాంతీయ ఛార్టర్డు అక్కౌంటెంట్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సమావేశానికి దక్షిణ దేశంనుంచి ఇతర రాష్ట్రాలనుంచి కూడా అనేకమంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ సి. యస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీమతి ఆర్. శివభోగం సభాసదులకు స్వాగతం చెప్పారు.

డా॥ రామస్వామి అయ్యర్ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ యిలా అన్నారు:

ఛార్టర్డు అక్కౌంటెంట్ల వృత్తికి 40 యేండ్ల క్రితమే ప్రభుత్వ ఆమోదం లభించినా యిటీవల 7 ఏళ్ళ క్రితము మాత్రమే శాసనరీత్యా ఆమోదం చేకూరింది. న్యాయవాదులకేగాక, ఇతర వివాద వృత్తికారులకు కూడా ఉండగల శాసనబద్ధమైన వృత్తి సంఘము మీకుకూడా ఉంటున్నది. అకౌంటెంట్ల వృత్తిలో ప్రవేశించేవారికి తర్ఫీదు నొసగి పరీక్షలు జరిపి వృత్తినియమాలను కూడా నిర్ణయించగల అధికారం మీ సంఘానికి ఉంది" అకౌంటెంట్లు నిజాయితీతో తమ విధులను నిర్వర్తిస్తూ, వాణిజ్య పారిశ్రామికాభివృద్ధి సహాయపడగలరని ఆశిస్తున్నాను."

సమావేశం విజయాన్ని కోరుతూ భారత ఉపాధ్యక్షుడు, మదరాసు, ఆంధ్ర, ఒరిస్సా గవర్నర్లు, మదరాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, శ్రీ రాజమన్నారు, శ్రీ సి. రాజగోపాలాచారి, డా॥ విశ్వేశ్వరయ్య మొదలైనవారు పంపిన సందేశాలను శ్రీ ఎస్. సూర్యనారాయణ చదివారు.

సాయంత్రం సభ ప్రతినిధులకు కేంద్ర సంఘ సభ్యుల గౌరవార్థం పౌర సన్మానము రాత్రి ఉడ్‌లాండ్సులో విందు జరిగాయి.

గ్రామ పారిశుద్ధ్యం

రెడ్‌క్రాస్ సంఘం కృషి

శ్రీకాకుళం, మార్చి 25: ఇక్కడ జూనియర్ రెడ్‌క్రాస్ సంఘ సభ్యుల శిక్షణ జరుగుతున్నది. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు నేటి ఉదయం గూనపాలెం హరిజనవాడకువెళ్ళి వీధులను, బావులను శుభ్రం చేశారు.

శ్రీకాకుళం గవర్నమెంట్ సెకండరీ ట్రెయినింగ్ పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ పి. సి. వేమన్న యీ నెల 28 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాళ్ళబండి వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

డాక్టరు బలిజేపల్లి లక్ష్మీకాంతశాస్త్రి, వఝల నరసింహంగారలు ప్రసంగించారు. శ్రీ డి. వి. ఎస్. నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

గ్రామ పాఠశాల ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, మార్చి 26: సాలిహుండంలోని బౌద్ధ అవశేషాలనుచూచి తిరిగి వస్తూ శిమ్మపేటలో ప్రాథమికపాఠశాలకు రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎమ్. పాయ్ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. జాతీయవికాస కార్యక్రమ పథకం ప్రకారం ఈ పాఠశాలను నిర్మించారు. శిమ్మపేటచరిత్రను ప్రణాళిక శాఖాధికారి శ్రీ ఎమ్. వి. సుబ్రహ్మణ్యం వివరించారు. శ్రీయుతులు ఎన్. వీరాస్వామి, వి. లక్ష్మీనారాయణ, శివరావుగారలుకూడా ప్రసంగించారు.

సాలూరు బోర్డు ఉన్నత పాఠశాల

సాలూరు, మార్చి 29: సాలూరు బోర్డు ఉన్నత పాఠశాల సాహితీసమితి వార్షికోత్సవం శ్రీ ఎమ్. వి. ఎ. ఎన్. పాత్రుడు అధ్యక్షతన ఈ నెల 23 వ తేదీ జరిగింది. శ్రీయుతులు పి. ఎ. నరసింహం, వి. ఎల్. నాయుడు, ఎ. పున్నయ్యశాస్త్రి మొదలైనవారు ప్రసంగించారు. పాటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు.

ఆంధ్రరాష్ట్ర సినిమా పనివారి సంఘం

విజయవాడ, మార్చి 30: ఆంధ్రరాష్ట్ర సినిమా పనివారి సంఘ వార్షిక సమావేశం ఈ నెల 25 న జరిగింది. శ్రీ జె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ క్రింది కొత్త కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు శ్రీ జె. సత్యనారాయణ ఉపాధ్యక్షుడు శ్రీ జె. భీమారావు కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు, సహాయకార్యదర్శి శ్రీ ఎస్. రామచంద్రరావు, కోశాధికారి శ్రీ కె. నరసయ్య, కార్యవర్గసభ్యులు శ్రీయుతులు ఎస్. సంజీవరావు, ఎ. వెంకటరమణరావు, ఎమ్. ఎన్. చౌదరి, కె. కె. మూర్తి, బి. వి. శేషయ్య; టి. ఓ. సత్యనారాయణ, నటరాజన్, సి. హెచ్. కృష్ణారావు, కె. వెంకటరత్నం. కె. బాబాలాల్, బి. ఎన్. శర్మ, వెంకటేశ్వరరావు, ఎమ్. బాబ్జీ, శేషగిరిరావు, లక్ష్మణరావు, ఓ. నరసింహారావుగారలు.

ఆస్తి అప్పుల పంపకంలో అన్యాయం జరగదు

హైదరాబాద్ శాసనసభలో ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 1: హైదరాబాదులోని మూడు భాషా ప్రాంతాల మధ్య ఆస్తి అప్పులను సమానంగా పంపిణీ చేయటానికి సాధ్యమైన ప్రతిపనీచేస్తామని హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు నిన్న శాసనసభలో వాగ్దానం చేశారు.

ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందగలరని ఆశిస్తున్నాను. మనం రెండు శతాబ్దాలుగా కలసి మెలసి ఉన్నాం. విడిపోయే టప్పుడు స్నేహితులమా దిరి వేరవుదాం.

శాసన సభ ఆఖరు సారిగా సెప్టెంబర్‌లో సమావేశం అవుతుంది. అదే మన కడపటి సమావేశం కావచ్చు. ఆ సమావేశంలో సభ, రాష్ట్రవిభజన, దానికి సంబంధించిన యితర విషయాలపై జరిగిన కృషిని సమీక్షిస్తుంది.

కర్ణాటక మరాఠ్వాడా ప్రాంతీయసంఘాలు

జమాఖర్చుల బిల్లుపై (అప్రోప్రియేషన్ బిల్) ప్రతిపక్షనాయకుడు చేసిన ప్రసంగానికి సమాధానం చెప్తూ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు, తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి సంఘం మాదిరి కర్ణాటక మరాఠ్వాడా ప్రాంతాలకు ప్రాంతీయ సంఘాలను కోరటం గతిజల సేతుబంధనం లాంటిదన్నారు. అయితే యివి రెండూ తెలంగాణామాదిరి వెనకబడిన ప్రాంతాలవటంవల్ల వీటికి కొన్ని రక్షణలు కల్పించటానికి సాధ్యంకావచ్చు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం కొత్త రాష్ట్రాలను ఏర్పరచేటప్పుడు జిల్లాను సరిహద్దు ప్రాతిపదిగా తీసుకోవాలని సూచించింది. భారతప్రభుత్వం తాలూకాను సరిహద్దు ప్రాతిపదికగా స్వీకరించింది. అయితే సరిహద్దు నిర్ణయంలో రెవిన్యూ ఫిర్కాను ప్రాతిపదికగా అంగీకరించాలని మనం కేంద్రాన్ని కోరవచ్చు. ఏ విషయంలో నయినా మార్పులు అవసరం అని తోచేయెడల అందుకు సంబంధించిన సభ్యులు యేకగ్రీవంగా కోరేపక్షంలో బిల్లులో ఎలాంటి మార్పులనైనా సాధించవచ్చు.

వచ్చే ఆరుమాసాల కాలం చిరాకెత్తిస్తుంది. ప్రజలు సహనంతో ఉండి అన్ని విషయాల్లో ప్రభుత్వంతో సహకరించే ఎడల ప్రదేశాల మార్పిడి ప్రశాంతంగా జరిగిపోతుంది. భూసంస్కరణల విషయంలో భయపడాల్సిన పనిలేదు. భాషాప్రాంతాలు ప్రధానరాష్ట్రాలలో లీనం అయినప్పుడు వీటికి విలువవుండదు. ప్రస్తుత ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం 1958 నాటికి రాష్ట్రం అంతటా అమలుజరిగే పద్ధతిలో యీ సంస్కరణలు అమలు జరుగుతాయి. ప్రతిపక్షం కోరినట్లు వచ్చే ఆరునెలల్లో యీ ప్రణాళికను రాష్ట్రం అంతటా ప్రవేశపెట్టటం సాధ్యంకాదు. దీనికి కొన్ని చిక్కులు ఉన్నాయి. ప్రణాళికా సంఘం దేశం అంతటా భూసంస్కరణలు జరగాలని నిశ్చయించింది. ఈ నిర్ణయం దృష్ట్యా కొత్తరాష్ట్రాలు యీ సంస్కరణలను అమలు జరుపుతాయని నమ్మకం ఉన్నది.

'మద్య నిషేధానికి సైనికులు సిద్ధమే'

కమోడోర్ అర్జున్‌సింగ్ ప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 1: దేశం అంతటా మద్య నిషేధాన్ని అమలుపరిచినప్పుడు సైనిక బలాలు కూడా దాన్ని పాటిస్తాయని, ముందుగా సైన్యాలే ఈ నిషేధానికి పూనుకుంటాయని ఎయిర్ కమోడోర్ శ్రీ అర్జున్ సింగ్ నేడు విశదం చేశారు.

పైలెట్ కోర్సు విద్యార్థులను పరిశీలిస్తున్న సందర్భంలో ఆయన ఈ మాటలు చెప్పారు. సైన్యంలో అంతా త్రాగుబోతులేనన్న అపప్రథను కూడా ఖండించారు.

యుద్ధకాలం ఈ ప్రథ నిజమైతే కావచ్చు. కాని ఇప్పుడు 100 కి 59 మంది ఆఫీసర్లు అసలు మద్యాన్నే ముట్టరు. ఆసవాన్ని అంటరు. మిగిలిన వారిలో 100 కి 30, 40 మంది పార్టీల్లోను, విందుల్లోను తప్ప ఇతరత్రా ఆసవాన్ని పుచ్చుకోనివాళ్లు వున్నారు. కొంతమంది నిత్యం ఆసవాన్ని సేవించే వాళ్లు వున్నా, వాళ్లు కూడా హద్దులను గమనిస్తారనే, ఆ పని చేస్తూ వుంటారు అన్నారు.

విజయవాడ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంలో తొలిదశ సమాప్తి

ప్లాట్‌ఫారం ప్రారంభోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 1: విజయవాడ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఒకదశ ఇవాళ పూర్తయింది. పాత మీటర్ గేజ్ ప్లాట్‌ఫారంని బ్రాడ్ గేజ్ ప్లాట్‌ఫారంగా మార్చారు. మీటర్ గేజ్ రైళ్లు అగడానికి వేరే చుట్టూ మార్గాలతో ఒక ప్లాట్‌ఫారం నిర్మించారు. ఆపని పూర్తయి ఇవాళే పాతమీటర్ గేజ్ ప్లాట్‌ఫారంవద్ద ఢిల్లీ నుంచి వచ్చిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఆగింది. ఈ మార్పుకి దక్షిణరైల్వే ప్రాంతీయ ఇంజనీరు శ్రీ యం. ఓ. థామ్సో ప్రారంభోత్సవం జరిపారు.

భవనాల శాఖ ప్రధాన ఇంజనీర్

కర్నూలు, ఏప్రిల్ 1: భవనాల శాఖ ప్రధాన ఇంజనీర్ శ్రీ సి. శేషావతారం ఈ నెల 3 వ తేదీనమద్రాసు వెళ్లి 4 వ తేదీ అక్కడ జరిగే వివిధశాఖల ప్రధానాధికారుల సమావేశంలో పాల్గొంటారు. 6 వ తేదీ ఇక్కడికి తిరిగి వస్తారు.

సంపాదకునకు లేఖలు

ధాన్యం ధరలు

ఆర్యా, తెండూరులో ధాన్యం ధరలు దినదినం పెరిగి పోతున్నవి. కూలీలు, గుమాస్తాలు మొదలయిన పేద వర్గాలు చాలా యిబ్బంది పడుతున్నారు. పేదరైతులకు వ్యవసాయానికి కూడా చాలాయిబ్బంది కలుగుతుంది. కనుక వెంటనే చౌక డిపోలు తెరవాలి. వి. రామచంద్రయ్య.

* * *

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు

ఆర్యా! ఆంధ్ర ప్రభుత్వము 1956-57 సంవత్సరము నుండి ఉన్నత పాఠశాలలలో మూడవ ఫారము వరకు ఉచిత విద్య నేర్పాటు చేయుటకు నిశ్చయించినారు. అందువలన ప్రాథమికోన్నత పాఠశాలలలో వెంటనే సంఖ్య పడిపోవడము జరుగుతుంది. ఇది సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ఒక పెద్ద దెబ్బగా ఉన్నది. హానీ ఉన్నత పాఠశాలలలో సంఖ్య పెరుగుతుంది కదా అనుకున్నా, సెకండరీ సెక్షనులో ఇది వరకే తీసివేయబడిన వారికి అవకాశము లభిస్తుంది గాని క్రొత్తవారికి కాదు. ముఖ్యముగా మేనేజిమెంటు పాఠశాలల వారు ప్రాథమిక పాఠశాలలలో హయ్యరుగ్రేడు ఉపాధ్యాయులను నియమించుటకు యిష్టపడతారు. గాని సెకండరీ ఉపాధ్యాయులను నియమించటానికి యిష్టపడరు.

అందువలన ప్రాథమిక పాఠశాలలలో కూడ ముందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రాధాన్యం యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. దీనివలన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు రక్షణ కలిగించడమే గాక, హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు త్వరపడి సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులుగా మారటకు కూడ అవకాశము కలుగుతుందని ఆశిస్తున్నాను.

చల్లపల్లి, ము॥ వి॥ మూర్తి.

శ్రీ మురార్జీ దేశాయ్‌కి హోం మంత్రి పదవి?

(ఆంధ్రపత్రిక విలేకరి)

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయిని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారన్నది ఇప్పుడు రూఢిఅయినట్లు కన్పిస్తున్నది. అక్టోబరులో బహుశా వీరు కేంద్ర మంత్రివర్గంలో చేరవచ్చుననుకుంటున్నారు.

శ్రీ మురార్జీ హోంమంత్రిగా ప్రస్తుతం పండిట్ పంత్ స్థానాన్ని అలంకరిస్తారు. పండిట్ పంత్ శ్రీ వి. టి. కృష్ణమాచారి స్థానే ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షపదవిని వహిస్తారు.

సౌరాష్ట్రం మాజీ ఆర్థికమంత్రిని పరిశ్రమలు, వ్యాపారం శాఖలోకి తీసుకుంటున్నారు. ఈయనకు, శ్రీ హుమయూన్ కబీర్ కు వెంటనే ఉద్యోగాలు లభ్యమయ్యేట్లు కన్పిస్తున్నాయి. శ్రీ కబీర్‌ను కూడా ఈశాఖలోనే మంత్రిగా వేస్తారని తెలుస్తున్నది. కొందరు రాజ్యసభలో సభ్యులుగా వున్నారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిని విదేశాల్లో గవర్నరుగా పంపిస్తారని అభిజ్ఞలు అంటున్నారు.

ఆకాశవాణి

మంగళవారం, ఏప్రిల్ 3

విజయవాడ

ఉ॥ 6-30 స్వాగతం 6-35 ప్రసార విశేషాలు 7-0 తెలుగు వా. 7-15 మధురాను ఓ వలె. 7-30 మదరాసు వలె. 8-0 అంగ్ల వా.

మ॥ 1-0 ఢి వలె. 1-30 ఎ వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2-0 ఢి వలె. 2-10 హిందీలో కార్యక్రమం.

సా॥ 5-30 మల్లాది శ్రీరామమూర్తి 5-45 సంగీత శిక్షణ, 6-0 స్థానికప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రా॥ కార్యక్రమం. 7-0 తెలుగు వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 ఎం. ఎ. కల్యాణకృష్ణభాగవతర్ వీణ కారైకుడి ముత్తు అయ్యర్ మృదంగం. 8-30 గీతమంజరి (తె) 8-45 ఫిలిం గీతాలు (తె) 9-0 అం. వా. 9-15 సాహిత్యసంచిక ప్రాచీనాంధ్రవిమర్శకకవులు నన్నెచోడ (ప్రసంగం.) 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-50 స్వాగతం 6 55 కార్యక్రమం. 7 వాద్య సమ్మేళం. 7,15 తమిళ వా. 7-30 మధుర ప్రద్యసాధన.

మ॥ 12-30 ఎం. గణేశన్. 1 మహిళామండలి. 1-30 (తి). 1-40 హిం వా. 1-50 (తి). 2 తమిళ వా. 2-10 కుమార్ సుధాబాలకృష్ణ (హిందీ ప్రసంగం) అవధనందన్. 2 45 తమిళ ప్రసంగం. 2 విరామ సంగీతం. 2-50 భామా విశ్వనాథన్, ఎస్. రావు.

సా॥ 5-0 పాశ్చాత్య సంగీతం. 5-30 సృష్టి (ఆంగ్లమున ఉపన్యాసం). జె. హేడన్. (ఎగ్మూరులోని సెంట్ ఆండ్రూస్ చర్చినుండి రిలే). 6-05 ప్రాంతీయ వా. 6-15 ఎస్. అనంతకృష్ణన్. 6-45 టి. సుందరి. 7-15 తమిళ వా. 7-30 తిరుచి వలె. 9 లలిత గీతావళి. 9-15 హిందీ పాఠం. 9-30 ఢి వలె. 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 ఉదయ గానం 7-30 ఎ వలె 8 అంగ్ల వా.

మ॥ 12 కార్యక్రమ వివరణ 12-30 ఎ వలె 1 గీతమాలిక 1-30 అంగ్ల వా 1-40 గానమంజరి 1-50 తెలుగు వా 2 సారంగి 2-10 ఎ వలె.

సా॥ 5 ఎ వలె 5-10 స్థానిక ప్రకటనలు 6 అంగ్ల వా 6-5 ప్రాంతీయ వా 6-15 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 పురాణకాలక్షేపం 7-30 మద్రాస వలె 9 అంగ్ల వా 9-15 తిరుచి వలె 11 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 తెలుగు వా. 7-15 పి. చెల్లప్ప 7-45 కన్నడవా. 8 అంగ్లవా. 8-15 హిందీవా. 8-30 ఖయాల్ 8-45 గీత్, భజన్.

మ॥ 12-30 భజనామృత్ (తె) 12-50 మరాటి వా. 1 (తె) 1 50 తెలుగువా.

సా॥ 5-30 ఖయాల్ 5-45 ఘజల్ 6 మరాటీలో కార్యక్రమం 6-30 (తె) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7 తెలుగువా. 7-15 గ్రామసీమ 7-45 గీత్ భజన్ 8 అనువాద వైచిత్రి: నన్నయ ఫణితి (ప్రసంగం) జి. రామకృష్ణశర్మ 8.15 శ్రోత ఉత్తరాలకు జవాబులు 8-20 గీతావళి 8-30 పి. చెల్లప్ప 9 అంగ్లవా. 9-15 ఉర్దూవా. 9-30 హుజార్ కోకిలా (హిందీ నాటిక) రచన: రామమూర్తి 10 ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

గ్రంథ ప్రచురణ ప్రమాణాలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: ప్రమాణాలను నిర్ణయించడం ప్రారంభమైన తరవాత ప్రథమంగా భారతదేశం పుస్తక ప్రకటనను గురించి కొన్ని ప్రమాణాలను నిర్ణయించింది. భారత ప్రమాణ నిర్ణయ పరిషత్తువారు ఒక పుస్తకంలో అట్ట, దానిలోపలి తొలి, మలి కాగితాలు ఎట్లావుండాలో, విషయక్రమణిక ఎట్లావుండాలో నిర్ణయిస్తూ విశిష్టప్రమాణాలను నిర్ణయించింది.

అంతర్జాతీయ ప్రమాణనిర్ణయవ్యవస్థ వారి వ్యవహారపత్రి సంఘంవారు ఈ సమాచారాను అనుసరించి కొన్ని ప్రమాణాలను సిద్ధంచేయాలని ఆలోచిస్తున్నారు.

కర్నూలు, ఏప్రిల్ 1: రాయలసీమ శెట్టిబలిజ మహాసభలో పాల్గొనేందుకు శాసనసభ సభాపతి శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్న నేటి ఉదయం ఇక్కడినుంచి నంద్యాలకు బయలుదేరి వెళ్ళారు.

సైనిక సమీకరణ శాంతి పథం కాదని శ్రీ భావే

గుంతకల్లు ప్రార్థన సభలో ఉద్బోధ

అనంతపురం, మార్చి 30: "ప్రేమశక్తి ఆత్మశక్తి గుర్తించనంతవరకు దేశం నిర్భయంగా వుండలేదు. కేవలం సైనిక సమీకరణద్వారా దేశాన్ని రక్షించుకోలేం. పాకిస్థాన్ తన సైనికశక్తిని పెంపొందించుకుంటున్నదని మనం కూడా సమాయత్తం కావడం అర్థరహితం. శాంతి నెలకొనటానికి అది మార్గం కాదు" అని ఆచార్య వినోబాభావే నిన్న సాయంత్రం గుంతకల్లులో ప్రార్థనసభలో ప్రసంగిస్తూ తమ అభిప్రాయం వెల్లడించారు.

శ్రీ భావే నిన్న ఉదయం గుంతకల్లు చేరుకున్నారు. కలెక్టరు శ్రీ కొండలరావు డాక్టరు శ్రీ విశ్వం ప్రభృతులు స్వాగతమిచ్చారు.

శ్రీ భావే మాట్లాడుతూ యిలా అన్నారు.

"అంతరంగిక శక్తి ప్రభావం ప్రజలకు బాగా తెలియాలి. ప్రేమశక్తి ఆత్మశక్తి గుర్తించక కేవలం సైనిక సమీకరణ ద్వారానే దేశాన్ని సంరక్షించుకోలేం. కులమత భాషా విభేదాలతో మన ఉత్తమ సంస్కృతిని, విజ్ఞానాన్ని మలినపరచుకోరాదు."

"నేడు వివిధ దేశాలు పరస్పరం అనుమాన భయాలతో కృంగిపోతున్నాయి. ఆత్మవిశ్వాసంతో ప్రవర్తిస్తే ఏ ప్రమాదం రాదు. సైన్యాభివృద్ధికి పూనుకోవడం ఆదేశం అసమర్థతను బుజువు చేస్తుంది. మానవజాతి ఒక్కటే నన్న భావం కలిగినప్పుడే నిర్భయత కలుగుతుంది. సమస్యల శాంతియుత పరిష్కార మార్గమే భూదానోద్యమ లక్ష్యం. ప్రభుత్వం వలన యిది కాదు. ప్రజల శక్తితోనే గమ్యస్థానం చేరగలం."

జిల్లాకలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం పంచిన భూముల వివరాలు తెలిపారు. జూన్ లోగా అసలు యీ జిల్లాలో భూములులేని పేదలు అంటూ ఎవరూ వుండకుండా వుండేలా ప్రయత్నిస్తున్నామన్నారు.

గుంతకల్లులో శ్రీ భావేకు 100 ఎకరాల భూమి 42 సంపత్తిదాన పత్రాలు లభించాయి.

చిప్పగిరిలో స్వాగతం

కర్నూలు, మార్చి 31: చిప్పగిరి గ్రామానికి శ్రీ భావే 28 వ తేదీన వచ్చారు. గ్రామస్థులంతా యీ సందర్భంలో తగాదాలు విస్మరించి సహపంక్తి భోజనాలు చేశారు. శ్రీ విరూపాక్షరెడ్డి, శ్రీ లక్ష్మన్న (రెండువర్గాల పెద్దలు) కలిసి శ్రీ భావేకు స్వాగతం యిచ్చారు.

సాయంత్రం ప్రార్థన సమావేశంలో శ్రీ భావే ప్రసంగిస్తూ రమ్యమైన ఆలయాలుగల యీ గ్రామంలో తగాదాలు వుండటం వారి నిజమైన దైవభక్తిని చాటదని, నిర్మలహృదయంతో దైవానికి ఫల పుష్పాదులు సమర్పించుటే నిజమైన భక్తి అని చెప్పారు. అందరూ దేవుని బిడ్డలుగా తలచాలని కోరారు. కలిసి మెలిసి వుండమని హితవు చెప్పారు.

ధాన్యం ధరలు

హైద్రాబాద్‌లో ఆందోళన

హైదరాబాద్, మార్చి 31: శాసనసభలో కాంగ్రెస్, సభ్యులు, ప్రతిపక్షసభ్యులూ కూడా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలు అంతులేకుండా పెరిగిపోతున్నందుకు ఆందోళన వెల్లడించారు. ప్రభుత్వం రాష్ట్రంలో ధాన్యం చౌకగా లభించే పద్ధతిలో దుకాణాలను తెరవాలనీ, వ్యాపార తంత్రాలను అరికట్టటానికి ప్రతిగా ఆహార ధాన్యాలను విడుదల చేయాలని వీరు కోరారు.

అనుబంధ వైమానిక బలాల నిర్మాణం

శ్రీ కట్జూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: అధునాతన యుద్ధ వ్యవహారంలో దేశీయ రంగం అతి ముఖ్యమైంది. కాబట్టి ఎప్పుడు అది పటిష్టంగా వుండేట్లు మాచుకోవాలి అని నేడు అనుబంధ విమానబల ప్రారంభోత్సవం చేస్తూ రక్షణ మంత్రి డా॥ కట్జూ ఉద్ఘాటించారు. ఈ అనుబంధ విమాన బలాన్నే పౌరుల విమాన బలం అని కూడా అంటున్నారు.

దీన్ని ప్రారంభిస్తూ రక్షణ మంత్రి ఈలా అన్నారు: ఎప్పుడు రిజర్వులో మంచిబలం వుండాలి. అప్పుడు, ఏదన్నా అపాంతరస్థితి వచ్చినప్పుడు అసలు సైన్యం ఈ రిజర్వుమీద ఆధారపడి పని చేసుకుపోవటం సాధ్యమవుతుంది. ప్రజలకు, సైన్యాలకు మధ్య సన్నిహిత సంబంధం వుండటం అవసరం.

మద్యనిషేధం అమలుకు తేదీలు

నిర్ణయించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని శ్రీ నందా

న్యూఢిల్లీ, మార్చి 31: దేశం అంతటా ఒకేసారి మద్యనిషేధాన్ని అమలుజరపడం అంటూ సాధ్యపడదని, ఆయా రాష్ట్రాల స్థితిగతులనుబట్టి ఆ తేదీలు నిర్ణయించవలసి వుంటుందని, మొత్తంమీద ఆ తేదీలను నిర్ణయించే అధికారంమాత్రం రాష్ట్రాలకు వుండదని, కేంద్రమే నిర్ణయిస్తుందని ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

లోక్‌సభలో నేడు శ్రీ సి. ఆర్. నరసింహం మద్యనిషేధాన్ని గురించి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రెండో పంచవర్ష ప్రణాళికలో యీ మద్యనిషేధాన్ని అంతరంగిక భాగంగా గుర్తించాలని, ప్లానింగు కమిషనువారు దాన్ని అమలుపరచవలసిన తేదీని నిర్ణయించాలని కోరారు.

దానికే. దీనివారి దీనికే.

ఆటవిక ప్రాంతాల్లోను, కొండజాతి ప్రాంతాల్లోను యీ మద్యనిషేధాన్ని అమలు జరపడంలో, మద్యనిషేధ పరిశీలన సంఘంవారు చేసిన సూచనలను పాటించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

ప్రజా సహకారానికి విజ్ఞప్తి

శ్రీ కృపలానీ విమర్శ

ప్రభుత్వవిధాన వివరణ

ప్రతిపాదిత తీర్మానానికి ఆమోదం

మద్యనిషేధాన్ని వాయిదా వెయ్యడం తగదు

ప్రపంచ బౌద్ధదర్శ సంఘ సమావేశం

ఇటీవల జరిగిన కైకలూరు పశు ప్రదర్శనంలో చిన్న జతలలో మొదటి బహుమతి పొందిన శ్రీ కౌమినేని వెంకయ్యగారి ఎద్దు.

కైకలూరు పశుప్రదర్శనంలో నే పెద్ద జతలలో మొదటి బహుమతిపొందిన శ్రీ కంబూరి వెంకటరామరాజుగారి ఎద్దు.

ఆంధ్రరాష్ట్రానికి రు 70 కోట్ల అప్పు

1 వ పేజీ 8వ కాలం తరువాయి

సుమారు రు 180 కోట్లు భరించవలసి ఉంటుంది."

ఆతరువాత వంశధార, తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణపథకాలను ప్రస్తావించిపీటన్నింటికీఅప్పుడూ పేణా కేంద్ర ప్రభుత్వం సహాయపడుతున్న దనిముఖ్య మంత్రి అన్నారు. "ఈఅప్పును చిన్న చిన్న వాయిదాలలో తీర్చివెయ్యడానికి కృషి చెయ్యాలి."

"మద్రాసు రాష్ట్రంనుంచి విడిపోయేప్పుడు ఆంధ్రకు రు 80 కోట్ల అప్పు ఉన్నది. ఈ అప్పు ఇప్పుడు రు 70 కోట్లవరకు పెరిగింది.

రాష్ట్రాల బిల్లు

స్వల్ప సవరణలతో మద్రాస్ శాసనసభ ఆమోదం

మద్రాసు, మార్చి 31: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లును స్వల్ప మార్పులతో నేడు మద్రాసు శాసనసభ ఆమోదించింది. ఈ మార్పులను గూడా రాష్ట్ర ప్రభుత్వమే సూచించింది. పార్లమెంటు దీన్ని చర్చించినప్పుడు, ఈ సవరణలను బిల్లులో చేర్చవలసిందిగా సభవారు అభ్యర్థించారు.

...పొచ్చరించారు.

బిల్లులో వున్న ప్రాంతీయ మండలి సంఘాల అంశాన్ని తొలగించడం తగునని కొంతమంది సభ్యులు సవరణను ప్రతిపాదించారుగాని, సభవారు వాటిని తిరస్కరించారు. మరికొంతమంది ఈ సంఘాలలో సభ్యత్వాన్ని పెంచాలని, శాసన సభ్యులకు వీటిల్లో...

భారత పాకిస్థాన్ సరిహద్దుల సర్దుబాటు సమస్య

త్వరలో సర్వే అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 31: శ్రీ నెహ్రూ పాకిస్థాన్ ప్రధాని శ్రీ మహమ్మదాలీల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల వల్ల సత్ఫలితం కలిగింది. వీటిని పురస్కరించుకొని భారత పాకిస్థాన్ సర్వే ఉద్యోగులు ఉభయదేశాల మధ్యనున్న సరిహద్దులను నిర్ణయించటానికి సమావేశం అవుతున్నారు.

ఇటీవల ఒక సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ, ఉభయులూ అంగీకరించిన అంశాలపై త్వరలో సరిహద్దుల నిర్ణయం జరగవచ్చునని తెలియ జేశారు.

పరిశ్రమలలో రహస్య రంగం?

న్యూఢిల్లీ, మార్చి 31: పరిశ్రమల్లో ప్రభుత్వం స్వయంగా నిర్వహించే రంగం, వ్యాపారులు పాల్గొనే రంగం కాకుండా మరొకటి- "రహస్యరంగం" ఉందా అనేమాట ఇవాళ లోక్‌సభలో ప్రసంగవశంలో వచ్చింది.

మైసూరు ముఖ్యమంత్రి సంతృప్తి

ఇప్పుడు మైసూరులో వున్న ఏ భాగాన్ని గాని, ఈ బిల్లు ఎవరికీ సంక్రమింప జేయటంలేదు. ఇట్లా మన కోర్కెలన్నీ నెగ్గాయి. కేరళులు, మద్రాసువారు, ఆంధ్రులు అంతా మైసూరులో చేరబోతున్నారు. వీరు గూడా కన్నడిగులకు మల్లే భారతీయులు గనుక, వారి వాంఛను మన్నించక పోవడం భావ్యం కాదు.

"ఇది పాసవుతుందో పోతుందో చెప్పలేం. ఇక ఇప్పుడు ఈబిల్లును విశ్లేషించకూడదు.

"మైసూరుకు సంబంధించినంతవరకు అనేకమైన సరిహద్దు సమస్యలు తలఎత్తాయి. వీటి విషయంలో దురాశ పనికిరాదు. "సోదరులను మరిచి ఉద్రేకం పొందడం తగదు."

వికాస కేంద్రాలతోపాటే మద్య కేంద్రాలు

ఆంధ్ర తెలంగాణా విలీనీకరణ సమస్య

సహోద్యోగులతో ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి చర్చ

కర్నూలు, మార్చి 31: ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల విలీనీకరణ సమస్యలను గురించి ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి ఇతర ప్రభుత్వ కార్యదర్శులతో ఇవాళ సంప్రదించారు.

ఉభయ ప్రాంతాలూ విలీనంకావడానికి పట్టుమని ఇంక ఆరు మాసాలుకూడా లేదు.

ఉభయ ప్రాంతాల ప్రభుత్వ శాఖల విలీన సమస్యను ముఖ్యంగా కార్యదర్శులు చర్చించినట్లు తెలుస్తోంది.

ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రంలో 1784 మంది గెజెటెడ్ ఉద్యోగులూ, 98,412 మంది నాన్ గెజెటెడ్ ఉద్యోగులూ ఉన్నారని ఇటీవలనే ప్రచురించిన వివరాలవల్ల తెలుస్తోంది.

హైదరాబాదు శాసనసభకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఇటీవల తెలియపరిచిన వివరాల ప్రకారం, హైదరాబాదు ప్రభుత్వంలో...

...చెయ్యలేదు. త్వరలో ఈ శాఖ ఇంక ఎప్పుడైనా ఏర్పాటు కావచ్చుకాని వాస్తవంగా విలీనీకరణ కార్యక్రమం హైదరాబాద్ ప్రభుత్వోద్యోగులను మూడు భాషా ప్రాంతాలకూ విడమర్చే వరకూ ఆగవలసి ఉంటుంది.

తెలుగుమాతృభాష గాకల వారి విషయంలో ఏర్పాటుకి ఏమీ చిక్కు ఉండదు. ఉర్దూ ఉద్యోగుల విషయంలో మాత్రం ఇంకా సమాలోచనలు జరగవలసి ఉంది.

ఇవాళ కార్యదర్శులు చేసిన నిర్ణయాలను పై వారం హైదరాబాద్ నాయకులిక్కడికి వచ్చినప్పుడు వారికి తెలియపరచగలరు.

నాగజాతిపై చర్యల బాధ్యత

సైన్యానికే వుండాలని ఉన్నతస్థాయి నిర్ణయం

షిల్లాంగ్, మార్చి 31: నాగ ప్రాంతాలలో అతివాదులపై తీసుకునే చర్యలపై పూర్తి అజమాయిషీని భారత సైన్యమే వహించాలని నేడు జరిగిన...

హైద్రాబాద్ జైళ్లలో కమ్యూనిస్టులు

కనికరం చూపుతామని ముఖ్యమంత్రి హామీ

రష్యా ఉపప్రధాని శ్రీ మికోయాన్, సోవియెట్ రాయబారి శ్రీ మెన్షికోవ్ మార్చి 28 వ లోక్‌సభను సందర్శించారు. పార్లమెంటు భవనం వద్ద పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హావారికి స్వాగతంచెప్పి తీసుకువెళ్లుతున్న దృశ్యం.

చేనేత వస్త్ర ఎగుమతి

నాణ్యత నిర్ణయానికి ప్రత్యేక సంఘం

బొంబాయి, మార్చి 31: అఖిల భారత చేనేతబోర్డు చేనేతవస్త్రాల ఎగుమతికి వీలుగా నాణ్యతను నిర్ణయించేందుకుఅవకాశాలను పరిశీలించటానికి ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది. ఈ సంఘంలో అధికారులు అనధికారులు సభ్యులుగా ఉంటారు. దేశంలో చేనేత పరిశ్రమకు గట్టిపునాది ఏర్పడ్డ తరవాత భారతదేశంలో తయారయ్యే చేనేత వస్త్రాల ఎగుమతులను అభివృద్ధి చేయటానికి వివిధ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని యీ సంఘం అభిప్రాయపడ్డది. ఈ సంఘం చేనేత కార్మికుల అప్పుల భారాన్ని గురించిన నివేదికను గమనించి సిల్కు వస్త్రాలను ఉత్పత్తి చేసే నేత కార్మికులను ఋణ విముక్తి చేయటానికి ఆరంభంలో రెండు పథకాలను ఆమోదించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ ప్రాథమిక పథకాలను ప్రవేశపెట్టటం వల్ల ప్రభుత్వం ఈటి ప్రయోజనాన్ని తెలుసుకోటానికి అవకాశం ఏర్పడుతుంది. అప్పుడు దేశంలో వివిధ ప్రాంతాల్లోని చేనేత కార్మికుల ఋణభారానికి సంబంధించిన...

'శ్రమ పండిత్' బిరుదులు

ఈ నూతన శకం ఆరంభం అయ్యే సందర్భంలో అక్టోబర్ మొదటి తేదీకి ముందే ఖైదీల సందరిని విడుదలచేస్తూ ఒక ప్రకటన జరగాలని ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేశారు.

...లలో ఈ వ్యక్తిగత కృషిని ఖచ్చితంగా సమన్వయించటం సాధ్యపడదు. కాబట్టి ప్రతిపరిశ్రమకు వేరువేరుగా ఈ పోటీని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పోటీలను వ్యక్తిగత కార్మికుల మధ్యగాకుండా యంత్రాల మధ్య జరిపించటం మరో మార్గం.

లంక భూములకు శిస్తు మినహాయింపు

రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 30: నరసాపురం తాలూకా ఇలపకుర్రు హరిజన, అగ్నికుల క్షత్రియ వ్యవసాయ సహకార సంఘం చెల్లించవలసిన రు. 3676 బకాయిలు విషయమై రెవెన్యూమంత్రికి శాసనసభ సభ్యుడు శ్రీ గంజి నాగేశ్వరరావు ఒకవిజ్ఞప్తి సమర్పించారు. కిందటేడు ఈ సంఘం 226 ఎకరాల లంకభూమి సాగు చేశారు. వరదలు, అధిక వర్షాలవల్ల పంట పూర్తిగా పోయింది...

త్వం ఇవ్వవలసిన శిస్తుమినహాయింపు ఇవ్వ లేదని వివరించుతూ సంక్షేమశాఖ మంత్రికి శ్రీ నాగేశ్వరరావు మరొక విజ్ఞప్తి సమర్పించారు. వీలైనంత త్వరగా ఈ సహాయం జరిగే ఏర్పాటు చేయించమని విజ్ఞప్తిలో కోరారు.

నరసాపురం తాలూకా పెనిమంచిలి నివాసి గొట్టుముక్కల నరసయ్య అనే...

కొత్త కంపెనీల చట్టం:

మేనేజింగు ఏజెన్సీలు

[శ్రీ టి. ఎస్. మీనన్]

[నిర్వహణ శాఖ సహాయ కార్యదర్శి]

కేంద్ర ప్రభుత్వామోదం లేనిదే, ఏ కంపెనీ కూడా పబ్లిక్ కంపెనీగాని ప్రైవేటు కంపెనీగాని తన వ్యవహారాలను చూడటానికి, మేనేజింగు ఏజంట్లను నియమించరాదని కొత్త కంపెనీల చట్టం శాసిస్తున్నది. మేనేజింగు ఏజంటు నియామకం వల్ల, ప్రజా క్షేమానికి ఏ విఘాతము కలుగదని భావించి నప్పుడే, ఆ నియామకానికి ప్రభుత్వ ఆమోదం లభిస్తుంది. మేనేజింగు ఏజంటు పదవీ కాలపరిమితి, మొదటిసారిగా నియమిస్తున్నట్లయితే 15 సంవత్సరాలకూ, మొదటిసారి కానిపక్షంలో 10 సంవత్సరాలకూ మించరాదు. కేంద్ర ప్రభుత్వానుమతి లేనిదే, మేనేజింగు ఏజెంట్ల పునర్నియామకాలు జరుగరాదు. వర్తమాన ఒప్పందాల ప్రకారం మేనేజింగు ఏజెంట్ల పదవీ కాల పరిమితి కొత్త శాసనం అమలులోకి వచ్చే తేదీలోగా పూర్తి కాక పోయినట్లయితే, 1960 ఆగస్టు 15 వ తేదీలోగా వారి పదవీ కాలపరిమితి ముగుస్తుందని కొత్త కంపెనీల శాసనము నిర్దేశిస్తున్నది. అయితే కొత్త శాసన నిబంధనల ప్రకారం వారి పునర్నియామకాలు జరిగినట్లయితే, వారి పదవీకాలం ఇంకా కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టంగా మినహాయిస్తే తప్ప, మేనేజింగు ఏజెంట్ల పదవీకాలానికి సంబంధించిన ఈ నియమం, నిబంధనలు ప్రైవేటు కంపెనీలకు కూడా వర్తిస్తాయి.

కట్టుదిట్టాలను చట్టం నిర్దేశిస్తున్నది. ఒప్పందం ప్రకారం పదవీకాలం ముగిసేలోగా, ఆయన ఆర్జించగల మొత్తాన్ని, లేదా మూడేళ్లలో ఆయన ఆపదవిలో ఆర్జించగల మొత్తాన్ని వీటిలో ఏది తక్కువైతే, దాన్ని ఆయనకు నష్టపరిహారంగా చెల్లించవలసివుంది. ఈ ఉద్యోగం పోవడానికి పూర్వం మూడు సంవత్సరాల కాలంలో ఆయన ఆర్జించిన మొత్తానికి సగటు కట్టి, ఆవిధంగా గడించిన ఆయన వార్షిక రాబడిని బట్టి నష్టపరిహారాన్ని నిర్ణయిస్తారు.

అధికారాలు

డైరక్టర్ల బోర్డు ఆదేశం ప్రకారం, కంపెనీల చట్టంలో ఎనిమిదవ షెడ్యూలు క్రింద పేర్కొన్న నిబంధనల ప్రకారం, మేనేజింగు ఏజంటు తన అధికారాలను చలాయిస్తాడు. బోర్డు నిర్ణయించిన పరిమితులను అధిగమించి, మేనేజింగు ఏజంటు పెద్ద జీతాలపై కంపెనీ మేనేజర్లను నియమించినప్పుడు గానీ, లేదా తన బంధువులకు కంపెనీలలో ఉద్యోగం ఇచ్చినపుడుగాని డైరక్టర్ల బోర్డు ఆమోదాన్ని పొందవలసి వుంది.

మేనేజింగు ఏజెన్సీ పద్ధతిలో ...

ఏజెంటు ఆ బోర్డుకు ఇద్దరు డైరక్టర్లను నియమించవచ్చును. డైరక్టర్ల సంఖ్య అయిదుకంటే తక్కువయిన పక్షంలో మేనేజింగు ఏజెంటు ఒక డైరక్టరును నియమించవచ్చును. కొత్త చట్టం ప్రకారం, మేనేజింగు ఏజెంటు తన కంపెనీ వ్యాపారపు లాభనష్టాలకు సంబంధించిన వివరాలను వాటాదార్లందరకూ చూడకుండా, పూర్తిగా తెలియజేయవలసి వుంది.

దర్యాప్తు సంఘం

పారిశ్రామిక, లేదా, వ్యాపార కంపెనీలలో మేనేజింగు ఏజెన్సీ పద్ధతిని రద్దుచేసే అధికారం కొత్త శాసనం ప్రకారం కేంద్రప్రభుత్వానికి సంక్రమించింది. ఇలా ముందు, ప్రభుత్వం ఆ కంపెనీ వ్యవహారాలను విచారించడానికై ఒక దర్యాప్తు సంఘాన్ని నియమిస్తుంది. దర్యాప్తు సంఘం పరిశ్రమకు సంబంధించిన అందరివద్దా సాక్ష్యాలు సేకరించి, జాతీయ ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమకు గల స్థానాన్నీ, ఆ యా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవలంబించవలసిన విధానాలను కూలంకషంగా పరిశీలించి, కేంద్ర ప్రభుత్వానికి తన సిఫార్సులు చేస్తుంది.

... కొత్త శాసనం విధిస్తున్నది.

పైగా, మేనేజింగు ఏజెంటు తాను పనిచేస్తున్న కంపెనీకి పోటీగా, ఆ కంపెనీ ప్రత్యేకంగా అనుమతిస్తే తప్ప, వ్యాపారానికి దిగరాదు. డైరక్టర బోర్డులో డైరక్టర్ల సంఖ్య అయిదును మించినట్లయితే, మేనేజింగు ...

ఇక్కడ వివరించడం సాధ్యం కాదు. అయినా, దినదినాభివృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వ్యవస్థలో మేనేజింగు ఏజెన్సీ పద్ధతి దుర్వినియోగం కాకుండా పార్లమెంటు కల్పించిన రక్షణలు ఈ వ్యాస పఠితలకు సులభంగా అవగాహన కాగలవు.

ప్రతిఫలం

మేనేజింగు ఏజెంట్లకు ప్రతిఫలం ...

1960 లో పరిస్థితి

అమ్మకాలపై కమీషన్

సరిహద్దుల రక్షణ

విమానాల పాత్ర

[వైమానికుడు ఎ. మెకెంజీ]

శత్రువిమానం వస్తుంటే, వెంటనే అదికనిపెట్టి, దానిని నిరోధించగలగాలంటే స్వదేశ విమానం అతి వేగంతో ప్రయాణిస్తూ, హఠాత్తుగా దానిపై దాడిచేయాలి. దీనికితోడు పోరాటంలోను, విమానచోదనలో వైమానికునికి నైపుణ్యం ఉండడం అవసరం.

శత్రువిమానాల ఆగమనాన్ని వీలైనంతత్వరలో కనిపెట్టడమే స్వదేశ వైమానికదళం ముఖ్య కర్తవ్యమై వుండాలి.

వైమానికదళం అగ్ర స్థావరంలో, శత్రువిమానాల ఆగమనాన్ని తెలియడానికి ఉపయోగించే పరికరాలు, సందేశాలను ప్రసారంచేసే ఉపకరణాలు అనేకం ఉంటాయి.

అగ్రస్థావరాలకు కొంతదూరంలోకి వచ్చిన ఏవిమానాన్నైనా సరే రేడియో లాజికల్ సాధనాలతో వెంటనే పని ...

... ప్రసారానికి సంబంధించిన వివరాలను అక్కడవున్న కొన్ని పటాల సహాయాన్ని బట్టి ఆ సమీపిస్తున్న విమానం ఎంత ఎత్తున ప్రయాణిస్తున్నదో నిర్ణయిస్తారు. తర్వాత యావత్తు సమాచారమూ అగ్రస్థావరంలోని ముఖ్యకేంద్రానికి అందజేస్తారు. ఆ అగంతుక విమానం శత్రువిమానమా, కాదా, అనే విషయం నిర్ణయిస్తారు. అది శత్రువిమానం అయితే, అసలు పని అప్పుడు ప్రారంభమౌతుంది. శత్రువిమానాన్ని ఎదుర్కొని, మార్గమధ్యంలోనే నిరోధించవలసి ఉంటుంది. సర్వసంసిద్ధమై ఉన్న స్వదేశ ఫైటరు విమానాలు శత్రువిమానాన్ని ఢీకొనడానికి వెంటనే బయలుదేరుతాయి. అక్కణ్ణుంచి అగ్రస్థావరంలో ఉన్న "కంట్రోలరు" రేడియో — టెలిఫోను సందేశాల ద్వారా, స్వదేశ ఫైటరు విమానచోదకునికి, శత్రువిమానం ఎక్కడ ఎంతఎత్తున ఏ దిక్కుగా ప్రయాణిస్తున్నది ఎప్పటికప్పుడు తెలియజేస్తూ మార్గదర్శకుడుగా వ్యవహరిస్తాడు, ఈవిధంగా శత్రువిమానాలు సరిహద్దును సమీపించక పూర్వమే, దేశీయ విమానదళం వాటిని నిరోధించడానికి సమాయత్తమౌతుంది. శత్రువిమానంతో పోరాటం ఇంకోక్షణంలో ప్రారంభమౌతుందనగా, స్వదేశ ఫైటరు విమానం "కంట్రోలరుకు" ఒక సంక్షిప్త సందేశం ద్వారా ఆ విషయం తెలియచేస్తుంది. ఈ పోరాటంలో ఎవరిది పైచెయ్యి అవుతుందనే విషయం ముఖ్యంగా వైమానికుల నైపుణ్యం, వారి నిరంతరాభ్యాసం ...

(శ్రీ జె. జె. ...)

భారత వైమానికదళం శక్తిసామర్థ్యాలు

[ఫ్లైట్ లెఫ్టినెంట్ యస్. వాసుదేవ్]

వైమానికదళం ఆధునిక యుద్ధ రంగంలో అతి ప్రముఖ పాత్రను వహిస్తున్నదని సర్వసామాన్యంగా అందరికీ తెలిసిన విషయమే. వైమానికదళం శక్తిసామర్థ్యాలు కలదైతేనే ఆ పాత్రను సమర్థంగా నిర్వహించ గలుగుతుంది. అయితే, వైమానిక దళం ఆకాశరంగంలో నిర్వహించే పాత్రకు, భూ, జల మార్గాలలో జరిగే యుద్ధాలకు సంబంధం లేదనుకోవడం పొరపాటు.

యుద్ధ సమయంలో వైమానిక దళానికి ఒక విశిష్టమైన పాత్ర లేకపోలేదు. శత్రువుపై ఆర్థికంగాను, రాజకీయంగాను దెబ్బతీసే బాధ్యత, కీలక స్థానా ...

... తప్ప, మనం యుద్ధంలోకి దిగము. మన విదేశాంగ విధానానికి జీవగఱ్ఱ అయిన "పంచశీల" విషయం అందరికీ తెల్సినదే. అందువల్ల మన వైమానికదళాన్ని కూడా దేశరక్షణావసరాలకు మాత్రమే పెంపొందించాలి.

పారిశ్రామికంగా వెనుకబడిన భారతదేశం వైమానిక ప్రపంచంలో విశేషంగా ముందడుగు వేయడం సాధ్యం కాదు. భారతదేశంలోని ఆర్థిక పరిమితుల దృష్ట్యా, సైనిక, నౌకా, వైమానిక బలాలను సమానంగా అభివృద్ధి చేయాలి. మన దేశరక్షణకు, మనకుగల కీలకలక్ష్యాన్ని చేరకముందే దానిని నిరోధించగలిగిన శక్తి కలిగి వుండాలి.

విధి బాధ్యతలు

రక్షణ అవసరాలు

పాకిస్తాన్ ప్రధాని వితండవాదం

కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపింది భారతదేశమేనట

ప్రధాని నెహ్రూపై ఆరోపణలు

కరాచీ, మార్చి 31: కాశ్మీరు, జునాగఢ్, హైదరాబాదులపై భారత దేశమే దురాక్రమణ జరిపిందనీ, అక్కడికి హిందూ గూండాలను పంపారనీ అసత్యారోపణలు చేస్తూ, ప్రధాని శ్రీ మహమ్మదాలీ పాకిస్తాన్ పార్లమెంటులో తామెంత దీర్ఘకృషి చేసినా పరిష్కర్త నియామకానికి శ్రీ నెహ్రూ సమ్మతించడం లేదని చెప్పారు.

శ్రీ మహమ్మదాలీ చేసిన దీర్ఘోపన్యాసంలో హిందూ గూండాలను కాశ్మీరుపైకి భారతదేశంపైకి పంపిందనే ఆరోపణ కొత్తగా ఇవాళ చెప్పిన విషయం. పాకిస్తాన్ దాడిమూకలను పంపినవిషయంలో శ్రీ నెహ్రూ ఆరోపణపట్ల శ్రీ మహమ్మదాలీ మౌనం ...

... పోయినట్లు నాటకం జరిపేశారు. భారత సైన్యాలు కాశ్మీరులో ముస్లిం ప్రజల తిరుగుబాటును అణచివెయ్యడానికి కాశ్మీరులో ప్రవేశించాయి.

అప్పుడు కాశ్మీరు ముస్లిములూ, వారికి తోడువచ్చిన పాకిస్తాన్ ...

మహరాజాతో "కుట్ర"!

... లో యుద్ధానికి దిగకూడదంటూ, తగవుల పరిష్కారానికి మొదట ప్రత్యక్ష రాయబారాలు, అవి ఫలించకపోతే మధ్యవర్తిత్వం, అది సాధ్యపడకపోతే పరిష్కర్త నియామకం వీనికి ఒప్పుకోవాలని పాక్ ప్రధాని సూచించారు. శ్రీ నెహ్రూ పరిష్కర్త నియామకానికి అంగీకరించలేదు.

అమెరికన్ పరిష్కర్త తతంగం

కాశ్మీర్ సమస్యని-అంటే ఏ దేశంలో చేరాలనే సమస్యని పరిష్కరించడంకోసం పరిష్కర్తని నియమించాలని తాము కోరడం లేదని పాకిస్తాన్ ప్రధాని వివరించారు. జనవాక్య నిర్ధారణ జరిపే ముందు తీసుకోవలసిన చర్యలేమిటో, ఈ సందర్భంలో సమితి తీర్మానాల అర్థం ఏమిటో ఈ విషయంపైన ఏకాభిప్రాయం కుదరలేదు.

ఆ తీర్మానాల అర్థం ఏమిటో తేల్చడానికే పరిష్కర్తను నియమించాలని తాము కోరుతున్నారని శ్రీ మహమ్మదాలీ అన్నారు. ఈ విషయం కోసమే అమెరికన్ నౌకాధిపతి ఎడ్మిరల్ నిమిట్జ్‌ను సమితి నియమించింది.

ఈ పరిష్కర్తృత్వానికి ఒప్పుకోవలసిందని అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, బ్రిటిష్ ప్రధాని అట్లీ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పరిష్కర్తగా నిమిట్జ్ నియామకానికి పాకిస్తాన్ ఒప్పుకుంది కాని భారత ప్రభుత్వం ఒప్పుకోలేదు.

పరిష్కర్తృత్వం అనే పద్ధతికి ఐక్యరాజ్య సమితి, కామనుంగ్ సమావేశం ఒప్పుకున్నాక ఇంకా భారత దేశం ఎందుకు ఒప్పుకో కూడదో బోధపడ్డం లేదని శ్రీ మహమ్మదాలీ అన్నారు.

... ప్రజల్ని ఎన్నడూ అణిచి పెట్టలేరు అన్నారు.అని పాక్ ప్రధాని అన్నారు.

కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని అమలు జరపడానికి, ఏది ఏమయినా సరే పాకిస్తాన్ పోరాడి తీరుతుందన్నారు.

పాకిస్తాన్ పట్ల భారత ప్రభుత్వం ... లోనే కాని చేతల్లో కనపడ్డంలేదు. పాకిస్తాన్‌కి భారతదేశంతో స్నేహ సహకారాలేకాని మరేమీ అవసరం లేదు. కాని ఎటువచ్చీ కాశ్మీరు విషయంలో భారత ప్రభుత్వం పట్టుదలే ఉభయదేశాల మధ్య విషం పోస్తున్నదని శ్రీ మహమ్మదాలీ అన్నారు.

ప్రధాని నెహ్రూతో దేవ్ చర్చలు

న్యాయం జరుగుతుందని నమ్మకం

న్యూఢిల్లీ, మార్చి 31: మహారాష్ట్ర నాయకుడు శ్రీ శంకరరావ్ దేవ్ నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను, హోం మంత్రి పండిత పంత్‌ను కలుసుకొని బొంబాయి నగరం భవిష్యత్తును గూర్చి చర్చించారు. శ్రీ నెహ్రూతో 45 నిమిషాలు, పండిత పంత్‌తో 60 నిమిషాలు మాట్లాడారు.

ఆ అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రిది ధర్మబుద్ధి అని, ఆయన మహారాష్ట్రులకు న్యాయం చేస్తారని తనకువున్న విశ్వాసము ఇప్పుడు బలపడిందని శ్రీ దేవ్ చెప్పారు.

ఈ చర్చలలో బొంబాయి భవితవ్యాన్ని గురించి కొత్త ఆలోచనలు ఏమీ జరిగినట్లు కన్పించడం లేదు. అయితే మహారాష్ట్రులపట్ల తనకుబాగా సానుభూతి ఉన్నదని మాత్రం శ్రీ నెహ్రూ అన్నారట. అంతేగాక ప్రస్తుతం బొంబాయి కేంద్రపాలిత రాష్ట్రంగా చేస్తున్నా ఇది దాన్ని గురించిన తుది పరిష్కారం అనుకోవద్దనిగూడా శ్రీ దేవ్‌తో అన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ దేవ్ గూడా ఈ విషయాలేమీ శ్రీ నెహ్రూతో మాట్లాడినట్లు లేదు. కాని బొంబాయి నగరాన్ని ఎప్పుడు కలిపేదీ తెలుసుకోడానికి మాత్రం ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

పూర్వం జె. వి. పి. నివేదికలో ...

'పాకిస్తాన్ తాటాకు చప్పుళ్లకు భయపడం'

కుచ్ఛితపు దృష్టి ప్రసరిస్తున్న వారికి శ్రీ పంత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 31: భారతదేశంమీద ఎవరైనా కుచ్ఛితపుదృష్టిని ప్రసరించినట్లయితే, ఆ కుచ్ఛితాన్ని అణచివేస్తామనీ, అట్టి రకం జనం జాగ్రత్తపడటం మంచిదని భారత దేశీయాంగమంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్ నేడు హెచ్చరిక చేశారు. అంతేగాక పాకిస్తాన్ చేస్తున్న తాటాకు చప్పుళ్ళకు భారతదేశం ఎంతమాత్రం బెదరదని, తన అభివృద్ధి కార్యాన్ని యథేచ్ఛగా సాగించుకుంటుదని కూడా స్పష్టం చేశారు.

ఢిల్లీ సిక్కులు నేడు శ్రీ పంత్‌కు సన్మానం చేశారు. ఈ సందర్భంలో ...

... పోరం సవ్యంగా తేలినందుకు దేశీయాంగ మంత్రి పంత్‌తో ...

పంజాబు సమస్య

పూనాలో ఘోరమైన అగ్నిప్రమాదం

కలపడిపోల పరశురామ ప్రీతి

పూనా, మార్చి 30: ఇక్కడ రవివార్ పేటలో ఈ మధ్యాహ్నం ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించింది. 60 ఇళ్లు, అనేక కలపగోదాములు దగ్ధమై పోయినవని, మరో 20 ఇళ్లు దెబ్బతిన్నవని, పురపాలక సంఘ అధికారుల ద్వారా తెలిసింది.

[illegible]

రైల్వే పనివారి ఐకమత్యం

కార్యవర్గ హర్షం

[illegible]

పరిశ్రమల జాతీయం

స్పష్ట నిర్వచనం అవసరం

[illegible]

నష్ట పరిహారం?

[illegible]

భారతదేశానికి విదేశ సహాయాలు

[illegible]

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

రెండో ప్రణాళిక కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 30: రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో 10 వేల గ్రామాలకు, 500 చిన్న పట్టణాలకు విద్యుత్ సౌకర్యాలను కలించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ 1955-56 నివేదికలో పేర్కొన్నారు. ఈ ఏర్పాట్లను అన్నింటిని చెయ్యడా[illegible]

[illegible]

పాక్‌నుంచి తిరిగి వచ్చిన ముస్లిములు

భారత సహాయం

[illegible]

క్రొత్త జీతాల అమలు

'సి' తరగతి పట్టణాలలో

[illegible]

అవినీతిపరులైన ఉద్యోగులకు శిక్షణలు

[illegible]

రిజర్వేషన్ రుసుం హెచ్చింపు

[illegible]

లోక్ సహాయక సేన శిక్షణ శిబిరాలు

[illegible]

ప్రపంచ ఆహార, వ్యవసాయ ప్రదర్శనం

[illegible]

గ్రామాల్లో పొదుపు ఉద్యమం

ప్రాథమికోపాధ్యాయుల ద్వారా

న్యూఢిల్లీ, మార్చి 31: చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం బాగా వ్యాప్తిలోకి తేవడానికి గ్రామసీమల్లో ప్రచారం నిమిత్తం ప్రాథమికోపాధ్యాయులను నియోగించాలని నిశ్చయించినట్లు, యిందుకు ఒక పథకం కూడా తయారైందనీ, త్వరలో అమలు జరుప[illegible]

[illegible]

ఉద్యోగ వార్తలు

[illegible]

ఆయుధాల పరిమితి ముందు తేలాలి

1 వ పేజీ 2 వ కాలం తరువాయి

లని రష్యా ఆశిస్తున్నది.

ఈ అన్ని విషయాలను గురించిన్నీ ఒప్పందం కుదిరి, అది అమలులోకి వచ్చిన అనంతరం మొదటి మూడు నెలలలోను ఏ రాజ్యం గాని తన సైన్యాలను గాని, ఆయుధాలను గాని పెంచకూడదు.

ఆ కాలంలోనే తేదు అన్ని సైన్యాలను 1955 డిశెంబరు 31 నాడు వున్న స్థాయికి తీసుకురావాలి. [illegible]

[illegible]

చట్టాలకు గవర్నరు ఆమోదం

[illegible]

కోలారు బంగారు గనులు

స్వాధీన పరచుకోవాలని నిర్ణయం

బెంగుళూరు, మార్చి 30: మైసూరు ప్రభుత్వం, కోలారు బంగారు గనులను స్వాధీనపరచుకోటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈవిషయమై తుదితో చర్చలు జరపటానికి ఏప్రిల్ రెండో తారీకున ఢిల్లీ రావల్సిందిగా కేంద్ర[illegible]

[illegible]

బాపట్ల తాలూకాలో అదనపు సాగు

లక్ష్మీపుర ధనం మంజూరు

[illegible]

వ్యవసాయ ప్రదర్శన శాల ఏర్పాటు

శ్రీ జైన్ ఆశాభావం

[illegible]

మైసూరు మంత్రి ఎన్నిక రద్దు

[illegible]

ప్రతిపక్షసభ్యుల ఉత్తరాల సెన్సార్

[illegible]

మద్రాస్ హైకోర్టు ఉద్యోగుల నాటకప్రదర్శన

[illegible]

శ్రీ యస్. శంభుప్రసాద్

[illegible]

మతం మార్చుకు పాకిస్తాన్ ఒత్తిడి

హైద్రాబాద్ షెడ్యూల్ తెగల నాయకుని హెచ్చరిక

హైద్రాబాద్, మార్చి 31: షెడ్యూల్డ్ తరగతుల ప్రజలను ఒత్తిడి చేసి ఇస్లామ్ మతంలోకి మార్చడమే పాకిస్తాన్ ప్రభుత్వ విధానమని హైద్రాబాద్ ప్రదేశ్ షెడ్యూల్డ్ తరగతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి అన్నారు.

[illegible]

తూర్పు బెంగాల్ కాందిశీకులు

పాక్ పార్లమెంటులో శ్రీ దత్త ప్రస్తావన

[illegible]

శరణార్థుల తీర్మానం నిరాకరణ

[illegible]

పోలీసుఉద్యోగుల జీతాల పరిమితి

[illegible]

మొట్టమొదటి గాంధీజీ ఆశ్రమం

గుజరాత్ విద్యాపీఠం స్వాధీనం

అహమ్మదాబాద్, మార్చి 31: గాంధీమహాత్ముడు దక్షిణాఫ్రికా నుంచి భారతదేశం రాగానే 1916 లో మొట్ట మొదట స్థాపించిన కొచ్రాబ్ గాంధీ ఆశ్రమాన్ని బొంబాయి ప్రభుత్వం ఇవాళ గుజరాతీ విద్యాపీఠం ధర్మకర్తలకు స్వాధీనం చేశారు.

[illegible]

భద్రాచలంలో ఎండలు

[illegible]

షష్టిపూర్తి ఉత్సవం

[illegible] పనిచేసిన ప్రముఖులు శ్రీ బి. వి. సంజీవరావు గారి షష్టిపూర్తి వుత్సవాన్ని నిన్న వైభవంగా జరుపుకున్నారు. పలువురు తమ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సంజీవరావు ఉచితరీతిని సమాధానమిచ్చారు.


డ్యూరాండ్ సరిహద్దు

పాకిస్తాన్‌కు అఫ్ఘన్ అధిక్షేపణ

కరాచీ, మార్చి 30: డ్యూరాండ్ రేఖను గురించి మనిలా సంధిరాజ్యాలు పాకిస్తానును బలపరిచిన కారణంగా అఫ్ఘనిస్తాన్ నేడు పాకిస్తాన్‌కు ఒక అధిక్షేపణను అందజేసింది. ఈ నెలలో ఇది రెండో అధిక్షేపణ. మొదటి అధిక్షేపణను యీ నెల తొలిదినాలలో అందజేశారు.

ఈ అధిక్షేపణలో అఫ్ఘనిస్తాన్ [illegible]

[illegible] గుండా తెప్పించుకోవలసిన అవసరం అఫ్ఘనిస్తాన్‌కు ఇప్పుడు లేదు. ఇది ఇట్లా వుండగా పశ్చిమ రాజ్యాల వారు కరాచీద్వారా కాబూల్‌కు విమానాలను నడపడాన్ని గురించి మంతనాలు సాగిస్తున్నారు.



భారత వాణిజ్యశాఖ—రష్యా బృందం—వాణిజ్య పారిశ్రామిక సాంకేతిక సహాయాలపై మార్చి 27 న చర్చించారు. రష్యా బృందంలో ఉప ప్రధాని శ్రీ మికోయాన్, రాయబారి శ్రీ మెన్షికోవ్, భారత బృందంలో శ్రీ టి. టి. కృష్ణమాచారి, సర్దార్ స్వరణ్ సింగ్ ఉన్నారు.

కేంద్రీయాంగమంత్రి పండిత పంత్ తో సోవియట్ ఉప ప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ గోష్ఠి.

ఢిల్లీలో సంగీత నాటక అకాడమీ నాటక గోష్ఠిలో పాల్గొన్న వారందరిని రాష్ట్రపతి పరిచయం చేసుకున్నారు.

ఎమ్మిగనూరుకు శ్రీ వినోబాభావే వచ్చినప్పుడు శ్రీ మాచాని సోమప్ప స్వాగతం ఇచ్చారు.

అలాస్కా కొండ ప్రాంతంలో (పర్వత శిఖరం వద్ద) వనరులతో పాటు ఆహార్యవిద్యకూడా నేర్చుకున్నారు. కొండలెక్కటం, ఖనిజశాస్త్రం—మంచులో ఉండే నేర్పు కూడా. 'యూనివర్సిటీ శిఖరం' అనే కొండను ఎక్కడంలో విద్యార్థులు చేసుకున్న ఒక మకాం.

కర్నూలు హిందీ ప్రచారక విద్యాలయంలో పండిత అవినందన్ అధ్యక్షత క్రింద విద్యార్థుల పట్టాల ఉత్సవం జరిగింది. శ్రీ నీలం సంజీవ రెడ్డి, శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర, శ్రీ డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ బాలమంద ఆప్టే, శ్రీ బాల గౌరిరెడ్డి, శ్రీ సత్యనారాయణ.

శ్రీ అనుమూలశెట్టి శ్రీరాములు శ్రేష్ఠి గౌరవ మేజిస్ట్రేట్ గా నియమితులైనందుకు వర్తక ప్రముఖులు సన్మానం చేశారు.

వేటపాలెం పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన విద్యార్థులు.

కాజ దొమ్మీ, ఖూనీ నేరం

ముద్దాయిల విడుదల

బందరు, మార్చి 30: క్రితం అక్టోబరులో, కాజ గ్రామంలో జరిగిన, దొమ్మీ, ఖూనీ నేరంలో కాకర్ల భద్రయ్య సహా 28 మందిపైన, దాఖలు చేసిన అభియోగాన్ని కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఓబుల రెడ్డి విచారించి, ముద్దాయిలు నిర్దోషులని మొన్న 27 న తీర్పు చెబుతూ విడుదలకు ఉత్తర్వు చేశారు.

నేరారోపణలో యిలా ఉన్నది. ముద్దాయిలు - బత్తిన రామస్వామి, శ్రీరాములు, కృష్ణమూర్తి కాజనివారు భద్రాచయుడు ... కాపురస్థులు గోపరాజు గోపి, మద్దు వెంకటేశు, కాజనివారు ముట్లమూలపిల్ల కాపురస్థులు మిగతా ముద్దాయిలందరు కాజ కాపురస్థులు. కాజ, దాని శివార్లలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు ఉన్నవి. ఈ రెండు పార్టీలమధ్య వైషమ్యం ఏర్పడింది. ఈ అసూయ వైషమ్యాలు, పంచాయతీబోర్డు ఎన్నికలలో మరీ వృద్ధి అయినవి. తాతా తాతియ్య (బహుశ: ఐదవ సాక్షి) కొట్టాడని, కమ్యూనిస్టులకు, ప్రతిపార్టీపై ద్వేషం హెచ్చింది. 16-10-55 ఉదయం ముద్దాయిలు 11, 18 మరో 10 మంది కాంగ్రెసు పార్టీకి చెందిన మురారి వెంకటేశ్వరరావును కొట్టారు. ఈ కారణంవల్ల, కాంగ్రెసు పార్టీవారు కక్ష తీర్చుకుంటారనే, తలంపుతో కాజలో విద్యాలయం మిల్లువద్ద సుమారు 50 మంది తాతా తాతియ్యను కొట్టాలని కూటమిగా ఏర్పడ్డారు. అప్పుడు ముద్దాయిలకు తాతియ్య పద్దా రాయుడు తోటనుంచి కాజకు వస్తాడని తెలిసింది. ఆరోజు ఉ 8-30 గం మురారి వెంకటరత్నం, అతనితో వస్తున్న స్నేహితుడు మంచి వెంకటరెడ్డి, విద్యాలయం మిల్లుదాటి కాజ గ్రామంలోకి వెళుతుండగా, ముద్దాయిలు 1 వ ముద్దాయి మురారి వెంకటరత్నమును (తాతియ్య మామ)కొట్టమని పురికొల్పగా 1 నుంచి 10 వరకు ముద్దాయిలు వెంకటరత్నమును కొట్టారు. 11, 12, 13 ముద్దాయిలవద్ద తప్ప, తతిమ్మావారివద్ద యీటెలు ఉన్నవి. మిగతావాళ్లవద్ద కర్రలు ఉన్నవి. 2 వ ముద్దాయి ఈటె కర్రతో వెంకటరత్నమును కొట్టాడు. ఆ దెబ్బకు అతను పడిపోయాడు. 4, 5, 7 ముద్దాయిలు కర్రలతో కొట్టడానికి ప్రయత్నించగా, మంచి వెంకటరెడ్డి అడ్డుపడ్డాడు. 6 వ ముద్దాయి మ్రిహర రామిరెడ్డి, మంచి వెంకటరెడ్డిని యివతలకు లాగివేశాడు. అంతట 8, 9, 10, 11, 7 ముద్దాయిలు వెంకటరత్నమును కర్రలతో మోదారు. 1 వ ముద్దాయి వెంకటరత్నంను చేతులతో పట్టుకొని నిలువబెట్టి, రొమ్ము నొక్కగా వెంకటరత్నము నెత్తురు కక్కాడు. 7 వ ముద్దాయి, వెంకటరత్నం నెత్తుటితో తడిసిన మట్టిని ప్రక్కన సీటిలో పారపోశాడు. వెంకటరత్నం 17-10-55 ఉదయం, బందరు ఆస్పత్రిలో మరణించారు.

ప్రాసిక్యూషన్ తరఫున 30 మందిని ముద్దాయిల తరఫున ముగ్గురిని సాక్షులుగా విచారించారు. నేరం ప్రత్యక్షంగా చూచినట్లు ప్రాసిక్యూషన్ తరఫున తెచ్చిన నలుగురు సాక్షులు చెప్పినది, న్యాయమూర్తి నమ్మలేదు. నేరము ఋజువు చేయుటకు ఏ మాత్రము సాక్ష్యము లేనందున, ముద్దాయిలందరిని నిర్దోషులని విడుదల చేస్తూ జడ్జీ ఉత్తర్వు చేశారు.

ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. పి. మల్లిఖార్జునుడు ముద్దాయిల తరఫున శ్రీయుతులు యిలమంచిలి నాగభూషణం కె. మద్దిరామయ్య, కాపు సుబ్బారావు గారలు వాదించారు.

అసలు యీ కేసులో మొత్తం ముద్దాయిలు 35 మంది. సెషన్సుకోర్టు విచారణకు వచ్చింది 25 మంది (11 నుంచి 35 వరకు) ముద్దాయిలు.

చీరాలలో ఖూనీ అభియోగం

నలుగురు ముద్దాయిల విచారణ

చీరాల, మార్చి 29: ఇక్కడ జయంతిపేటలో సంగులజాన్ పై దౌర్జన్యంచేసి చంపారని, యీ పురపాలక సంఘ సభ్యులైన గొట్టిపాటి ఆనందరావుపైన, మరో 12 మందిపైనా, దాఖలు చేసిన కేసులో 9 మందిని సబ్ మేజస్ట్రేటు శ్రీ కె. వి. ఆంజనేయులు విడుదలచేసి, మిగతా నలుగురిని సెషన్సు విచారణకు పంపుతూ తీర్పు చెప్పారు.

విడుదలఅయిన వారిలో పురపాలక సంఘ సభ్యుడు శ్రీ గొట్టిపాటి ఆనందరావు ఒకరు.

సబ్ మేజస్ట్రేటు కోర్టులో ముద్దాయిల తరఫున శ్రీ బసవరాజు లక్ష్మీనారాయణ, వి. ఎస్. వంకాయ్యర్ వాదించారు. ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి వాదించారు.

జిల్లాబోర్డుల సలహా సంఘాలు

15 రోజుల్లో

కర్నూలు, మార్చి 31: జిల్లాబోర్డులకు సలహాసంఘాల నిర్మాణం, యిక 15 రోజుల్లో ఖరారు అవుతుందని, స్థానికసంస్థల మంత్రి డా॥ ఎ. బి. నాగేశ్వరరావు తెలియజేశారు.

ఇప్పటికి 5 జిల్లాలనుంచి ప్రతిపాదనలు వచ్చాయని, మిగతా జిల్లాల నుంచికూడా రాగానే, యీ సంఘాల నిర్మాణం విషయం ప్రకటిస్తామని మంత్రి చెప్పారు.

ఈ సంఘాలలో వెనుకబడిన జాతులకు ప్రాతినిధ్యం యిచ్చే విషయం సంఘాలను నిర్మించేటప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తుందని డా॥ నాగేశ్వరరావు తెలియజేశారు.

అదనపు పన్నులు

కర్నూలుజిల్లా కిసాన్ సమ్మేళనం విజ్ఞప్తి

ద్రోణాచలం, మార్చి 25: అదనపు పన్నులను 1365 వ ఫసలీనుంచి వసూలు ప్రారంభించవద్దని, రైతులకు 18 వ నంబరు రసీదులను గ్రామాధికారులు ఇచ్చే ఏర్పాటు చేయించమని ప్రభుత్వాన్ని కోరుతూ కర్నూలు జిల్లా కిసాన్ సమ్మేళనం కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు. శ్రీ ఎస్. వెంకటయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. పి. సుబ్బరాయుడు, వి. ఎస్. సుంకన్నగౌడ్, చుక్కా నాగన్నగౌడ్, ఎస్. లక్ష్మన్న, పెద్దయ్య, టి. యు. నరసింహులుగౌడ్, శ్రీరాములు మొదలైన 25 మంది ప్రతినిధులు సమావేశానికి వచ్చారు.

క్రొత్త సంవత్సరానికి యీ దిగువ కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు- శ్రీ కె. వెంకటశెట్టి, ఉపాధ్యక్షుడు- శ్రీ ఎమ్. పి. నరసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి- శ్రీ ఎస్. వెంకటయ్య, సహాయ కార్యదర్శి శ్రీ పి. నారాయణరెడ్డి, మరి 20 మంది కార్యవర్గ సభ్యులు.

తాలూకా సమావేశకర్తలుగా యీ క్రిందివారు ఎన్నికైనారు: నంద్యాల- శ్రీ ఎస్. రామిరెడ్డి, ఆళ్ళగడ్డ- శ్రీ కె. రామకృష్ణగౌడ్, ద్రోణాచలం- శ్రీ టి. ఇ. నరసింహులుగౌడ్, పత్తికొండ- శ్రీ బాలకొండప్ప, ఆదోని- శ్రీ శేషయ్యగౌడ్, కంభం శ్రీ చేనిగెడ్డి చేని రెడ్డి, మార్కాపురం శ్రీ కె. రామయ్య.

చాలాకాలంగా సాగుచేస్తున్న బంజరులకు ఆయా రైతుల పేరిట పట్టాలను ఇప్పించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

అమెరికా కమ్యూనిస్టులు

ప్రయాణానుమతు లుండవు

వాషింగ్టన్, మార్చి 31: జూలై నుంచి ప్రయాణానుమతిపత్రాల కోసం దరఖాస్తులు పెట్టుకునేవారు, తాము ఎప్పుడైనా కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా ఉన్నదీ లేనిదీ దరఖాస్తులో తెలుపుకోవాల్సి ఉంటుందని అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగులు ప్రకటించారు.

ఇదివరలో ప్రయాణానుమతి పత్రాలకు ఎవరైనా దరఖాస్తులు పెట్టుకొంటే, ఆ దరఖాస్తుదారులు, కమ్యూనిస్టులని విదేశాంగశాఖకు దాఖలా కన్పించినప్పుడు, కమ్యూనిస్టు పార్టీతో వీరికేమైనా సంబంధం వున్నదా అని అడిగేవారు.

మార్షల్ దీవిలో అణుపరీక్ష తప్పదు

న్యూయార్క్, మార్చి 29: మార్షల్ ద్వీపాలపై అమెరికా అణ్వస్త్రాల ప్రయోగం గురించి యిక ప్రమేయం పెట్టుకోవడానికి సమితి ధర్మకర్తృత్వ సంఘం నిరాకరించింది.

తగు జాగ్రత్తలు తీసుకుంటామని, ప్రాణనష్టం కలుగనివ్వమనీ అమెరికా యిచ్చిన హామీలను గుర్తిస్తూ తీర్మానించింది. ద్వీపవాసులు నష్టపరిహారం కోరే సందర్భంలో న్యాయం కలుగజేయాలని సిఫార్సు చేసింది.

భద్రాచలంగ్రంథాలయానికి సహాయం

భద్రాచలం, మార్చి 26: ఈపట్టణంలోని శాఖా గ్రంథాలయానికి పుస్తకాలు, పత్రికలు సమకూర్చేందుకు సుమారు రు 1500 కేటాయించారని జిల్లా కేంద్ర గ్రంథాలయ నిర్వహణాధికారి శ్రీ కె. రమణమూర్తి చెప్పారు. ఆయన నిన్న ఇక్కడకు వచ్చి గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు.

దుమ్ముగూడెం, వెంకటాపురాలలో మరి రెండు గ్రంథాలయాలను నెలకొల్పే విషయం ఆలోచనలో ఉన్నదని తెలిసింది.

దుమ్ముగూడెంకు విద్యుచ్ఛక్తి

భద్రాచలం, మార్చి 26: ఇక్కడికి 16 మైళ్లు దూరంలో ఉన్న దుమ్ముగూడెం గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేసే పథకం త్వరలో అమలు జరుగుతుందని విద్యుచ్ఛక్తి శాఖ తూర్పు గోదావరి మండల ఇంజనీరు శ్రీ పి. వి. కృష్ణరావు అన్నారు. శ్రీ కృష్ణరావు నిన్న ఇక్కడికివచ్చి విద్యుచ్ఛక్తి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

మద్రాసు శాసనసభలో రాష్ట్రాల బిల్లు

విజయనగరరాష్ట్రం ఏర్పడాలని ఒకవాదం

మద్రాసు, మార్చి 31: గోదావరి, కృష్ణవంటి గొప్పనదులను ప్రకృతి, ఆంధ్రుల ప్రత్యేకసొమ్ముగా సృష్టించలేదు. అదేప్రకారం తిరువాంకూరు, మైసూరుజిల్లాలుకూడా అక్కడి వారి స్వంతమని భావించరాదు ప్రకృతి సౌభాగ్యమంతా అందరికీ ప్రయోజనకరమైన పద్ధతిలో ఉపయోగపడేట్లు చూడటానికి మండల సలహా సంఘాలు పనికి వస్తాయి" అని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శాసనసభలో ఒక ప్రతిపక్ష సభ్యుడు మండల సంఘాల స్థాపనకు సంబంధించిన క్లాజులను తొలగించాలని తెచ్చిన సవరణకు సమాధానం చెబుతూ అన్నారు.

ప్రాంతీయ మండలుల స్థాపనకు ఒప్పుకునే పక్షంలో కొంతకాలం తరువాత ఆ సంస్థ అధికారంలో కూడిన దక్షిణ ప్రదేశంగా మారటానికి వీలున్నదని అందుచేత యీ సలహా సంఘాలు స్థాపించరాదని ప్రతిపక్షవాదం.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతిపక్ష సభ్యులు అతిథింగా బెంగపెట్టు కోవలసిన అవసరం లేదని ప్రాంతీయమండలి అంతర్రాష్ట్రీయ వివాదాల విషయంలో సలహా యివ్వటానికి మాత్రమే ఉండగలవని అన్నారు.

సవరణ వీగిపోయింది.

ఆంధ్ర తాలూకాలపై సవరణ అనంతపురంలోని మడకసిర, ఆదోని ఆలూరు రాయదుర్గ తాలూకాలను కర్ణాటకంలో చేర్చాలని శ్రీ యస్. యస్. కోల్కె బెయిల్ తెచ్చిన సవరణను కూడా నిరాకరించారు.

కొత్తమైసూరు రాష్ట్రం పేరు విజయనగరం సంస్థానమని ఉంచాలా మైసూరు అనే పేరునే ఉంచాలా అనే విషయంపై ఇతర ప్రాంతాలకన్న డిగులలో మైసూరు వారు ఎలాటి సమాలోచనలు జరపలేదని, దానిపేరు విజయనగర రాష్ట్రం అని ఉండాలని శ్రీ కోల్కె బెయిల్ మరో సవరణ ప్రతిపాదించారు.

ఈ సవరణకూడా వీగిపోయింది.

ఆంధ్ర సరిహద్దు సమస్య

ఆంధ్ర ఎల్లల సమస్యను పరిష్కరించటానికి సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని రాష్ట్రాల పునర్నిర్మాణం జరగక పూర్వమే నియమించాలని కోరుతూ శ్రీ కె. వినాయకం సవరణ ప్రతిపాదించగా అదీ వీగిపోయింది.

నీలగిరిలను మైసూరులో చేర్చాలని శ్రీ అంగేటన్ తెచ్చిన సవరణకు మంత్రి బదులు చెబుతూ 1951 జనాభా లెక్కల ప్రకారం నీలగిరి జిల్లాలో తమిళుల సంఖ్య అధికమని తేలిందనీ అక్కడ తమిళులు 119045, తెలుగువారు 26469, మళయాళీలు 41461, కన్నడులు 40241, ఉండడంచేత నీలగిరి మైసూరుకు చెంద వీల్లేదని అన్నారు.

శ్రీ ఆరిగాడర్ సవరణ వీగిపోయింది.

డీసిల్ నూనెపై పన్ను

రూ. 9 లక్షల ఆదాయం

కర్నూలు, మార్చి 31: పెట్రోలు కాని (డిసెల్) నూనెపై గ్యాలనుకు పన్ను 0-1-6 నుంచి 0-3-0 అణాలకు పెంచడంవల్ల రు. 9 లక్షలు ఆదాయం రాగలదని, వాణిజ్య పన్నుల మంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు. పెట్రోలు అమ్మకంపై పన్ను ద్వారా వచ్చే రాబడిలో రూ. 7 లక్షలు తగ్గిందని గూడా ఆయన తెలియజేశారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor S. Sambhu Prasad.